జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 71 | హైదరాబాద్, డిసెంబర్ 30 బుధవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## ఎల్ఆర్ఎస్ లేకుండానే రిజిస్ట్రేషన్లకు అనుమతి




హైదరాబాద్ : వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ లేకుండానే వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతి తెలిపింది. కాగా కొత్తగా వేసిన లే అవుట్‌లకు మాత్రం ఎల్ఆర్ఎస్ తప్పనిసరి అని పేర్కొంది. కొత్త ప్లాట్లకు మాత్రం సంబంధిత సంస్థల అప్రూవల్ పొందిన తర్వాతే రిజిస్ట్రేషన్ జరగనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, నిర్మాణాలకు అడ్డంకులు తొలిగాయి. రిజిస్ట్రేషన్ అయిన వాటికి తదుపరి రిజిస్ట్రేషన్ కొనసాగించవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.



## రాజకీయాలు దేశాభివృద్ధికి ఆటంకంగా మారకూడదు

### ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (ప్రజాపాలన) : రాజకీయాలు దేశాభివృద్ధికి ఆటంకంగా మారకూడదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాజకీయాలను దూరంగా ఉంచాలన్నారు. దేశ మౌలిక సదుపాయాలు ఓ ప్రస్థానంగా కొనసాగాలని, ఐదేళ్ళ రాజకీయాల కోసం కాకుండా అనేక తరాలకు లబ్ధి చేకూర్చేందుకు ఈ ప్రస్థానం జరగాలని అన్నారు. ఈస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ఆపరేషన్ కంట్రోల్ సెంటర్‌ను, న్యూ భావ్‌పూర్-న్యూ ఖుర్జా సెక్షన్‌ను మంగళవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడారు. దేశంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో మౌలిక సదుపాయాల ప్రస్థానం అనేక తరాలకు లబ్ధి చేకూర్చేందుకు మిగతా 2లో..

# ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు..

## వేతనాలు పెంపు



హైదరాబాద్ : నూతన సంవత్సర కానుకగా రాష్ట్రంలోని అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలని అదేవిధంగా అన్నిశాఖల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ప్రభుత్వ ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు, వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగులు, డెయిలీ వైజ్ ఉద్యోగులు, ఫుల్ టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులు, పార్ట్ టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులు, హోంగార్డులు, అంగన్ వాడీ వర్కర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, విద్యా వలంటీర్లు, సెర్ఫ్ ఉద్యోగులు, గౌరవ వేతనాలు అందుకుంటున్న వారు, పెన్షనర్లు ఇలా అందరికీ ప్రయోజనం కలిగేలా వేతనాల పెంపు చేస్తామని సీఎం ప్రకటించారు. అన్నిరకాల ఉద్యోగులు కలిపి తెలంగాణలో 9,36,976 మంది ఉంటారని, అందరికీ వేతనాల పెంపు వర్తిస్తుందని సీఎం చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు తక్కువ వేతనాలు కలిగిన ఉద్యోగులున్న ఆర్టీసీలో కూడా వేతనాలను పెంచాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. అవసరమైతే వేతనాల పెంపువల్ల ఆర్టీసీపై పడే భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. వేతనాల పెంపుతో పాటు ఉద్యోగ విరమణ వయస్సు పెంపు, పదోన్నతులు ఇవ్వడం, అవసరమైన బదిలీలు చేయడం, సరళతరమైన సర్వీసు నిబంధనల రూపకల్పన, రిటైర్ అయ్యే రోజే ఉద్యోగులకు అన్నిరకాల ప్రయోజనాలు అందించి గౌరవంగా వీడ్కోలు పలకడం, కారుణ్య నియామకాలన్నింటినీ చేపట్టడం లాంటి ఉద్యోగ సంబంధ అంశాలన్నింటినీ ఫిబ్రవరి లోగా సంపూర్ణంగా పరిష్కరించనున్నట్లు సీఎం వెల్లడించారు.

**ఫిబ్రవరి నుండి ఉద్యోగ నియామకాల ప్రక్రియ..**

అన్నిశాఖల్లో ఖాళీలను గుర్తించి ఫిబ్రవరి నుండి ఉద్యోగ నియామకాల ప్రక్రియను చేపట్టనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ అంశాలన్నింటిపై అధ్యయనం చేయడానికి, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అధ్యక్షుడిగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ సభ్యులుగా త్రిసభ్య అధికారుల సంఘాన్ని ముఖ్యమంత్రి నియమించారు. ఈ కమిటీ జనవరి మొదటివారంలో వేతన సవరణ సంఘం నుండి అందిన నివేదికను అధ్యయనం చేస్తుంది. రెండోవారంలో ఉద్యోగ సంఘాలతో సమావేశం అవుతుంది. వేతన సవరణ ఎంత చేయాలి? ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఎంతకు పెంచాలి? సర్వీసు నిబంధనలు ఎలా రూపొందించాలి? పదోన్నతులకు అనుసరించాల్సిన మార్గమేమిటి? జోనల్ విధానంలో ప్రస్తుతం ఉన్న న్యాయపరమైన చిక్కులను అధిగమించే వ్యూహమేమిటి? తదితర అంశాలపై ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. అనంతరం క్యాబినెట్ సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.

**అన్ని స్థాయిల్లోని ఉద్యోగుల వేతనాల పెంపుకు నిర్ణయం..**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఎంతో గొప్పది. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో కూడా తెలంగాణ ప్రాంత ఉద్యోగులు టీఎన్జీవో పేరుతో తెలంగాణ అస్తిత్వాన్ని గొప్పగా నిలుపుకున్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే తెలంగాణ ఖచ్చితంగా ధనిక రాష్ట్రం అవుతుందని అంచనా వేశాం. అప్పుడు ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులకు మంచి వేతనాలు ఇవ్వవచ్చని భావించాం. అనుకున్నట్టుగానే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ ధనిక రాష్ట్రంగా మారింది. రైతుల కోసం, పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఉద్యోగుల సంక్షేమం కోసం కూడా ఎన్నో చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ ఏర్పడిన వెంటనే ఉద్యోగులకు 42 శాతం ఫిట్ మెంట్ తో వేతనాలు పెంచింది. ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు అన్ని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు, తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులకు, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచింది. ఇప్పుడు మరోసారి వీరందరికీ

మిగతా 2లో..

## గుజరాత్‌లో కూడా మేం పోటీ చేస్తాం: అసదుద్దీన్



హైదరాబాద్,డిసెంబర్ 29, ప్రజాపాలన : దేశ వ్యాప్తంగా మజ్లిస్‌ను బలోపేతం చేసుకోవాలని వ్యూహాలు రచిస్తున్న ఆ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తాజాగా ఓ కీలక ప్రకటన చేశారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా తమ పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. గుజరాత్‌లోని ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుపుతున్నామన్నారు. మధ్యప్రదేశ్ స్థానిక ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. ఇవాళ సాయంత్రం మీడియాతో మాట్లాడిన ఆయన.. లవ్ జిహాద్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో పోటీపై కీలక వ్యాఖ్యలు చేశారు.

బీజేపీపై విమర్శలు..

లవ్ జిహాద్ ఆర్డినెన్స్ చట్టంపై అసదుద్దీన్ మండిపడ్డారు. ఒకరి వ్యక్తిగత జీవితాన్ని, వ్యక్తిగత స్వేచ్ఛని హరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని.. బీజేపీ నేతలకు రాజ్యాంగం పట్ల అవగాహన లేదని ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధరణి తెచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు: వీహెచ్



హైదరాబాద్: వీవీ భూ సంస్కరణలు తెచ్చారని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ తెలిపారు. ఆయన ఆలోచనలు ఇందిరాగాంధీ అమలు చేశారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ధరణి అని తెచ్చి ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కీసరలో ప్రభుత్వం ఇచ్చిన దళితుల భూములను అక్రమంగా లాక్కున్నారని ఆరోపించారు. 2003 వరకు దళితుల మీద ఉన్న రెవెన్యూ రికార్డులు తర్వాత మారి పోయాయన్నారు. జ్యుడీషియరీని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంతకీ రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలు అవుతున్నాయా? అని అడిగారు. దీనిపై జనవరి 4న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వీహెచ్ వెల్లడించారు.



పార్టీపై రజనీకాంత్ సంచలన ప్రకటన..

# పార్టీ లేనట్టే..!

**చెన్నై, డిసెంబర్ 29 (ప్రజాపాలన) :** తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తన రాజకీయ అరంగేట్రంపై సంచలన ప్రకటన చేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా పార్టీ పెట్టట్లేదని తలైవా నేడు స్పష్టం చేశారు. అయితే రాజకీయాలతో సంబంధం లేకుండా తన ప్రజాసేవ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా అభిమానులకు మూడు పేజీల లేఖ విడుదల చేశారు.

**ఆత్మీయుల సూచనతో..**

'ప్రస్తుత కొవిడ్ పరిస్థితుల్లో పార్టీ ప్రారంభించకూడదని నిర్ణయించుకున్నా. ఆరోగ్యం ప్రాధాన్యమని ఆత్మీయులు సూచించారు. ఎంతో భారమైన హృదయంతో ఈ నిర్ణయం ప్రకటిస్తున్నా. ఇటీవల అనారోగ్య బారినపడటాన్ని దేవుడి సూచనగా భావిస్తున్నా. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇటీవల 120 మంది ఉన్న మా చిత్రబృందంలో కొందరు కరోనాకు గురయ్యారు. అలాంటిది నేను ఎన్నికల బరిలోకి దిగితే లక్షల మంది జనం మధ్యలోకి వెళ్లాలి. ప్రస్తుతం నా ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేను సాహసం చేయలేను. ప్రజలను ఇబ్బందుల్లో పెట్టలేను. కేవలం సోషల్‌మీడియా ప్రచారంతో మిగతా 2లో..

### ఇండియాలో ప్రాణాంతక

## కరోనా మ్యుటేషన్‌కు ఛాన్స్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 29 (ప్రజాపాలన) :** బ్రిటన్‌లో నమోదు అయిన కొత్త రకం కరోనా వేరియంట్ తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ వేరియంట్‌కు సంబంధించిన కేసులు ఇండియాలోనూ నమోదు అవుతున్నాయి. అయితే ఆ వేరియంట్ కన్నా మరింత ప్రాణాంతకమైన కరోనా రకాలు ఇండియాలోనూ మ్యుటేషన్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తీవ్రమైన చలిలోనూ చాలా మందికి కొత్త రకం కరోనా ఇన్‌ఫెక్షన్ సోకుతుందని అర్థమవుతోందని, అనేక దేశాలకు యూకే వేరియంట్ పాకిందని, మనకు కూడా ఆ వైరస్ వ్యాపించిందని, ఈ వేరియంట్ చాలా ప్రత్యేకంగా ఉందని, మనం దాని పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరూ కూడా అజాగ్రత్తగా ఉండరాదు అని డాక్టర్ వీకే పాల్ హెచ్చరించారు.

మరీ ఒత్తిడి వద్దు..

వైరస్ వ్యాధి నిరోధక వ్యవస్థపై అతిగా ఒత్తిడి తీసుకురావద్దు అని ఐసీఎంఆర్ డైరక్టర్ జనరల్ బలరామ్ భార్గవ్ తెలిపారు. రకరకాల చికిత్సా విధానాల చాలా న్యాయమైన రీతిలో అమలు చేయాలన్నారు. కేవలం మనకు లాభం చేసే చికిత్సా విధానాలకు మాత్రం ఓకే చెప్పాలన్నారు. అయితే ఏదైనా చికిత్స ద్వారా లాభం జరగని పక్షంలో అప్పుడు అలాంటి విధానాలను వాడవద్దు అన్నారు. లేని పక్షంలో వైరస్‌పై వత్తిడి పెరుగుతుందని, దాని ద్వారా వైరస్ తీవ్ర స్థాయిలో మ్యుటేషన్ జరిగే అవకాశం ఉంటుందని ఐసీఎంఆర్ డీజీ తెలిపారు. కొత్త రకం కరోనాకు చెందిన జన్యువు సీక్వెన్సింగ్ జరుగుతున్న కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న పది ల్యాబ్‌లు ఆ పనిచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ చెప్పింది. దాంట్లో ఐసీఎంఆర్, బయోటెక్ ఇండియా, సీఎస్ఐఆర్, ఆరోగ్య శాఖలకు చెందిన ల్యాబ్‌లు ఉన్నాయి. మిగతా 3లో..



# ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు..

(మొదటిపేజీ తరువాయి)

వేతనాలు పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికున్న ఆర్థిక పరిమితుల మేర ప్రభుత్వానికి సేవలు అందిస్తున్న అన్నిరకాల ఉద్యోగులకు ఖచ్చితంగా ఎంతో కొంత వేతనాలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం ప్రకటించారు.

**ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు..**

ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసున్సను పెంచుతామని టీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీనికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పదవీ విరమణ వయస్సును ఎంతకు పెంచాలనే విషయంలో అధికారుల కమిటీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చిస్తుంది. అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అని సీఎం కేసీఆర్ వెల్లడించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగులకు సంబంధించిన ప్రతి అంశం చిక్కుముడిగానే ఉండేది. ఏది ముట్టుకున్నా పంచాయితీ, కోర్టు కేసులే ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అవి కొనసాగాయి. ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసి, ఎన్నోసార్లు సంప్రదింపులు జరిపి, న్యాయ వివాదాలను పరిష్కరించుకొని ఇప్పుడిప్పుడే అన్ని విషయాల్లో స్పష్టతకు వస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం తన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా విధులు నిర్వర్తించే సౌలభ్యం కల్పించడానికి మార్గం సుగమమైంది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఉద్యోగులకు సంబంధించిన అంశాలన్నింటినీ పరిష్కరించాలి. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మొత్తం ప్రక్రియ పూర్తి కావాలి. మార్చి నుండి ఉద్యోగులంతా అన్నిరకాల సమస్యల నుండి శాశ్వతంగా విముక్తి కావాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**వివాదాల పరిష్కారంతో పదోన్నతులకు మార్గం..**

ఆంధ్రప్రదేశ్ తో వివాదం కారణంగా పోలీసు, రెవెన్యూ తదితర శాఖల్లో పదోన్నతులు ఇవ్వడం సాధ్యం కాలేదు. ఇప్పుడు ఆ గొడవలన్నీ పరిష్కారమయ్యాయి. కాబట్టి వెంటనే అన్ని శాఖల్లో పదోన్నతులు ఇవ్వాలి. అన్నిశాఖల్లో వెంటనే డీపీసీలు నియమించాలి. పదోన్నతులు ఇవ్వగా ఖాళీ అయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు ఇచ్చిన తర్వాత ఎన్ని ఖాళీలుంటాయనే విషయంలో స్పష్టత వస్తుంది. శాఖలవారీగా ఖాళీలను గుర్తించి ఫిబ్రవరి మాసంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.ప్రతి ఉద్యోగి తాను ఉద్యోగంలో చేరిన నాడే తాను ఏ సమయానికి పదోన్నతి పొందుతాడో తెలిసి ఉండాలి. రిటైర్ అయ్యే నాటికి ఏ స్థాయికి వెళతాడో స్పష్టత ఉండాలి. దీనికి అనుగుణంగా చాలా సరళమైన రీతిలో ఉద్యోగుల సర్వీసు రూల్స్ రూపొందించాలి. పదోన్నతుల కోసం ఎవరివద్దా పైరవీ చేసే దుస్థితి ఉండొద్దు. ఏ ఆఫీసుకూ తిరిగే అవసరం రావొద్దు. సమయానికి ఉద్యోగికి రావల్సిన ప్రమోషన్ ఆర్డర్ వచ్చి తీరాలి. ఉద్యోగులకు తమ కెరీర్ విషయంలో అంతా స్పష్టత ఉండే విధంగా సర్వీస్ రూల్స్ ఉండాలి. ఆయా శాఖల్లో శాఖాధిపతులు ఉద్యోగుల సంక్షేమాన్ని ఖచ్చితంగా పట్టించుకోవాలని సూచించారు.

**గౌరవప్రదమైన రిటైర్‌మెంట్..**

ఉద్యోగులు దాదాపు 35 సంవత్సరాల పాటు ప్రభుత్వం కోసం, ప్రజల కోసం విధులు నిర్వర్తిస్తారు. అలాంటి ఉద్యోగులకు చాలా గౌరవంగా వీడ్కోలు పలకాల్సిన అవసరం, బాధ్యత ఉంటుంది. నాలుగో తరగతి ఉద్యోగి నుండి శాఖాధిపతి వరకు ఎవరైనా సరే పదవీ విరమణ పొందితే వారికి ఆ కార్యాలయంలోనే ఘనంగా సన్మానం జరపాలి. ప్రభుత్వ వాహనంలోనే ఇంటికి తీసుకెళ్లి గౌరవంగా వీడ్కోలు పలకాలి. రిటైరైన రోజే రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ అందించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ల కోసం రిటైర్డు ఉద్యోగులు కార్యాలయాల చుట్టూ తిరిగే దురవస్థ తెలంగాణ రాష్ట్రంలో ఉండవద్దు. దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు.

**కారుణ్య నియామకాలు పూర్తి చేయాలి..**

ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించే కారుణ్య నియామకాల విషయంలో జాప్యం జరగడం అత్యంత విషాదకరమని సీఎం అన్నారు. దు:ఖంలో ఉన్న కుటుంబం ఉద్యోగం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం ఉండొద్దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో వెంటనే కారుణ్య నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు.

**ఫిబ్రవరి నుండి ఉద్యోగ నియామకాల ప్రక్రియ**

అన్నిశాఖల్లో ఖాళీలను గుర్తించి ఫిబ్రవరి నుండి ఉద్యోగ



నియామకాల ప్రక్రియను చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఖాళీల అధ్యయనానికి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అధ్యక్షుడిగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ సభ్యులుగా త్రిసభ్య అధికారుల సంఘాన్ని సీఎం నియమించారు. ఈ కమిటీ జనవరి మొదటివారంలో వేతన సవరణ సంఘం నుండి అందిన నివేదికను అధ్యయనం చేయనుంది. రెండోవారంలో ఉద్యోగ సంఘాలతో సమావేశం అవుతుంది. వేతన సవరణ ఎంత చేయాలి? ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఎంతకు పెంచాలి? సర్వీసు నిబంధనలు ఎలా రూపొందించాలి? పదోన్నతులకు అనుసరించాల్సిన మార్గమేమిటి? జోనల్ విధానంలో ప్రస్తుతం ఉన్న న్యాయపరమైన చిక్కులను అధిగమించే వ్యూహమేమిటి? తదితర అంశాలపై ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. అనంతరం క్యాబినెట్ సమావేశమై తుది నిర్ణయం తీసుకోనుంది.

# కాపాడిన కరోనా.. ఇప్పుడు ఇబ్బంది

విజయవాడ, డిసెంబర్ 29, (ప్రజాపాలన) : స్థానిక సంస్థల ఎన్నికలను జరపాలని రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే రెండో రకం కరోనా వైరస్ రావడంతో ఇప్పుడు ప్రభుత్వానికి ఎన్నికల వాయిదాకు అవకాశం చిక్కినట్లయింది. బ్రిటన్, ఇటలీలో రెండో రకం కరోనా వైరస్ రావడం, ప్రపంచ దేశాలన్నీ వణికిపోతుండటం అందరికీ తెలిసిందే. అయితే ఈ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సాధ్యం అయ్యే అవకాశం కన్పించడం లేదు.నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సహకరించడం లేదని గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. హైకోర్టును కూడా ఆయన ఆశ్రయించారు. తాను మార్చిలో పదవీ విరమణ చేస్తున్నందున ఫిబ్రవరి నెలలోనే ఎన్నికలను నిర్వహించాలని నిమ్మగడ్డ రమేష్ కుమార్ అనుకుంటున్నా కరోనా ఆయనను ముందు అడుగు వేయనీయడం లేదు.స్థానిక సంస్థల ఎన్నికలను నిమ్మగడ్డ రమేష్ కుమార్ కుమార్ కరోనా కారణంగానే వాయిదా వేశారు. అయితే అప్పట్లో కేవలం రెండు, మూడు కేసులే ఉన్నప్పటికీ కరోనాను సాకుగా చూపి వాయిదా వేశారు. ప్రభుత్వంతో ఏమాత్రం సంప్రదించకుండా వాయిదా వేయడంతో జగన్ సర్కార్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రభుత్వానికి, నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు మధ్య ఆరు నెలల నుంచి యుద్ధం కొనసాగుతూనే ఉంది.ప్రభుత్వం మాత్రం కరోనా వైరస్ ఉధృతి తీవ్రంగా ఉందని తాము ఎన్నికలను నిర్వహణకు ముందుకు రాలేమని పదే పదే చెబుతుంది. అయినా నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాత్రం రాజ్యాంగపరంగా ఎన్నికలను నిర్వహించాల్సిందేనని పట్టుబడుతున్నారు. కానీ తాజాగా కొత్తరకం కరోనా వైరస్ రావడంతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ వాదన ఇక బలహీనమయిందనే చెప్పాలి. ఇప్పుడు ఆయన న్యాయస్థానాలను ఆశ్రయించినా ఫలితం ఉండకపోవచ్చు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికల నిర్వహణలో ఫెయిల్ అవ్వక తప్పదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## పార్టీ లేనట్టే..!

(మొదటిపేజీ తరువాయి)

ఏ పార్టీ కూడా గెలువలేదు. అయితే నిజం మాట్లాడటానికి ఎప్పుడూ వెనుకాడను. రాజకీయాలతో సంబంధం లేకుండా నా ప్రజాసేవ నిరంతరం సాగుతోంది' అని రజనీ లేఖలో పేర్కొన్నారు. తన నిర్ణయం అభిమానులను విపరీతంగా బాధపెట్టి ఉండొచ్చని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు. ఇటీవల రజనీ అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. అధిక రక్తపోటు కారణంగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన.. రెండు రోజుల తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. గత శనివారం చెన్నై చేరుకున్నారు. అయితే ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి కొద్ది రోజులు రాజకీయాలకు దూరంగా ఉండాలని కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. రాజకీయాలు, పార్టీ పనులు అంటూ నిత్యం అవే ఆలోచనల్లో ఉంటుండం వల్లే మానసిక ఒత్తిడి పెరుగుతోందని, అందుకే కొద్ది రోజుల పాటు వీటన్నింటికీ దూరంగా ఉండాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రజనీ పార్టీ పెట్టట్లేదంటూ నేడు సంచలన ప్రకటన చేశారు.

అభిమానులకు మళ్లీ నిరాశే..

ఏళ్ల తరబడి ఎదురుచూపులకు తెరదించుతూ వచ్చే ఏడాది రాజకీయాల్లోకి వస్తున్నానంటూ తలైవా డిసెంబరు మొదటివారంలో ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన వివరాలను డిసెంబరు 31న వెల్లడిస్తానని చెప్పారు. 'త్వరలో అద్భుతాలు.. ఆశ్చర్యాలు జరుగుతాయి. మారుస్తాం.. అన్నింటినీ మారుస్తాం. ఇప్పుడు కాకపోతే మరెప్పటికీ జరగదు' అని రజనీ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని రోజులకు 'మక్కల్ సేవై కట్చి' పేరుతో తలైవా ఎన్నికల సంఘంలో పార్టీని నమోదు చేసినట్లు, ఆయనకు ఆటో గుర్తు కేటాయించినట్లు కూడా వార్తలు చక్కర్లు కొట్టాయి. అంతేగాక, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో రజనీ పార్టీ పోటీకి దిగుతుందనే వార్తలు కూడా వచ్చాయి. దీంతో తమిళనాట ఆయన అభిమానులు సంబరాల్లో మునిగితేలారు. అయితే అకస్మాత్తుగా రజనీ ఇటీవల అనారోగ్యానికి గురవడంతో ఆయన రాజకీయ ఆగమనంపై మళ్లీ సందిగ్ధత ఏర్పడింది.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కిషన్ రెడ్డి



జగిత్యాల డిసెంబర్ 29(ప్రజాపాలన):జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నం కిషన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవరాజు అధ్యక్షతన జర్నలిస్టులు సమావేశం కాగా జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దుగ్యాల గోపికృష్ణ రావు ఉపాధ్యక్షులుగా నల్లాల జైపాల్ మహమ్మద్ రఫీ సంయుక్త కార్యదర్శులుగా తిరునగిరి శ్రీనివాస్ తుమ్మనపల్లి మారుతీ కార్యనిర్వాహక కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారని సంజీవరాజు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా ఎండి సాజిద్అలీ పెండెం మహేందర్ మాకు రాజలింగం అంకం తిరుపతి ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అలిశెట్టి మదన్ మోహన్ చుక్క గంగారెడ్డి ఎండి హైదర్ అలీ గుర్రం చంద్రశేఖర్ సోమ జీవన్ రెడ్డి అనంతుల కాంతారావు తోట హన్మంత్ బోడ మనోహర్ నందా ఖాజా మొయినొద్దీన్ తన్వీర్ అష్రఫ్ రాజు నాయక్ సాతర్ల మహేష్ సాజిద్ రాగం రమేష్ కట్కూరి మల్లేష్ ఇక్రమోద్దీన్ రఘు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

**రూ.8 కోట్లతో చేపడుతున్న పిఏసిఎస్ గోదాం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే...**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డిపోచంపల్లి గ్రామం వద్ద పిఎసిఎస్ కొరకు కేటాయించిన 4 ఎకరాల స్థలంలో రూ.8 కోట్లతో నూతనంగా చేపడుతున్న గోదాం నిర్మాణ పనులకు ఈరోజు మంత్రి మల్లారెడ్డి గారు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు, ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి గారు, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి గారు, భౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి గారు, దూలపల్లి పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రాజు గారితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని, చిన్న, సన్నకారు రైతులకు పంట పెట్టుబడికి ఇబ్బందులు కలుగకుండా సంవత్సరానికి రెండు పంటలకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను సహకారసంఘం అందజేస్తున్నదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం సొసైటీ కృషి చేస్తుందని, వారికి సకాలంలో రుణాలను ఇస్తూ ప్రైవేటు అప్పుల బారిన పడకుండా కాపాడుతూ క్రాప్‌లోన్లు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సౌకర్యార్థం రెండు వేల ఐదు వందల మెట్రిక్ టన్నుల ఎరువులు, ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు వీలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఒక్కో గోదాం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్



ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ జ్యోతి, దూలపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఆదిరెడ్డి రవీందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు వెంకటేష్, ఎస్.భీమ్ రెడ్డి, ఎన్.కృష్ణ, చింతల మధు సుధన్, బూర్గుబావి సత్యనారాయణ, పెద్దన్నోల మల్లేష్, గుర్రాల కృష్ణ యాదవ్, డి.నరేందర్, చింతల శ్రీనివాస్, బి.మధు సుధన్, జిమ్మి నాగమణి, సగ్గిడి సావిత్రి, మైసిగారి మధన్ రావు, అక్కినబోయిన సత్యనారాయణ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రావి యాదవ్ మరియు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## రాజకీయాలు దేశాభివృద్ధికి ఆటంకంగా మారకూడదు : మోదీ

(మొదటిపేజీ తరువాయి)

జరగాలని, ఐదేళ్ళ రాజకీయాల కోసం కాదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు పోటీ పడాలనుకుంటే, మౌలిక సదుపాయాల నాణ్యత, వేగం, విస్తృతి కోసం పోటీ పడాలని తెలిపారు. ఏ దేశ పటిష్ఠతకైనా ప్రధాన ఆధారం మౌలిక సదుపాయాలేనని పేర్కొన్నారు. న్యూ ఖుర్జా రైల్ సెక్షన్‌లో మొదటి ఫ్రైట్ ట్రైన్ పరుగులు తీయడంతో భారతీయ రైల్వేల గత కీర్తికి నేడు (మంగళవారం) 21వ శతాబ్దపు ప్రత్యేకత లభించిందన్నారు. స్వయం సమృద్ధ నవ భారతం నినాదం స్పష్టంగా వినిపిస్తోందన్నారు. భారత దేశం ప్రపంచంలో గొప్ప ఆర్థిక శక్తిగా అవతరించే మార్గంలో దూసుకెళ్తోందని, అత్యుత్తమ అనుసంధానం మన దేశానికి చాలా ముఖ్యమైనదని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆధునిక అనుసంధానానికి సంబంధించిన ప్రతి అంశంలోనూ గత ఆరు సంవత్సరాల నుంచి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. హైవేస్, రైల్వేస్, ఎయిర్‌వేస్, వాటర్‌వేస్, ఐ-వేస్ అనే ఐదు చక్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెడుతోందన్నారు. ఈ దిశలో మంగళవారం ప్రారంభమైన భారీ ఈస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ గొప్ప ముందడుగు అని వివరించారు. ఒకే ట్రాక్‌పై ప్యాసింజర్ రైళ్లు, గూడ్స్ రైళ్లు నడిచేటపుడు గూడ్స్ రైళ్లు నెమ్మదిగా నడవడం, మధ్య మధ్యలో అంతరాయాలు ఏర్పడటం వల్ల రవాణా ఖర్చు కచ్చితంగా ఎక్కువగా ఉంటుందన్నారు. దీని వల్ల మన ఉత్పత్తులు మన మార్కెట్లలోనూ, విదేశీ మార్కెట్లలోనూ పోటీని తట్టుకోలేకపోతున్నట్లు తెలిపారు.

## రైతులకు వ్యవసాయ రుణాలు సకాలంలో అందించాలి

### జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : వ్యవసాయ రైతులకు రుణాలను సకాలంలో అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా వీధి వర్తకులకు సంబంధించిన రుణాలను అందించాలని సూచించారు. మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రుణాలను అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. గతంలో



రుణాలు మంజూరు చేసిన వారి నుండి అట్టి డబ్బులను సర్టిఫికెట్లు రికవరీ చేసి గ్రౌండింగ్ చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కిసాన్ మిత్ర కాల్ సెంటర్ కోఆర్డినేటర్ హర్షత్ మాట్లాడుతూ రైతుల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించాలని పేర్కొన్నారు. ఏడుగురికి సంబంధించి నష్ట పరిహారం విద్యుత్ ట్రాన్స్ ఫారాలు, లూజ్ వైర్ల సమస్యల పట్ల తెలియజేశారు. ఈ సమావేశంలో ఎల్డిఎం రాంబాబు, డీఆర్డిఎ కృష్ణన్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్, వివిధ బ్యాంకు మేనేజర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట ప్రణాళికతో కెరెల్లి గ్రామాభివృద్ధి








వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : గ్రామంలో ఏ వీధి చూసినా మురికి కాలువల నీటి దుర్గంధభరిత వాసనతో సహవాసం చేసేవారు ప్రజలు. ముక్కు పుటాలను సైతం కదిలించలేని గ్రామ ప్రవేశ మార్గాలు, వీధులు. అనునిత్యం ప్రజలు ఆ మురికి కూపంలోని ఈగలు, దోమల బెడదతో నరకయాతన పడేవారు. సూర్యుడు అస్తమించితే కారు చీకట్లు కమ్ముకునేవి. వర్షాకాలం వచ్చిందంటే మట్టి రోడ్లతో ప్రతి రోజు సంఘర్షణే. ఇండ్ల చుట్టూ రాళ్ళు, కట్టెలు, మట్టి కుప్పలతో దర్శనమిచ్చేవి. ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కల పొదలు ఉండడంతో పాములు, తేళ్ళకు ఆవాస కేంద్రాలుగా మారాయి. విద్యుత్ దీపాలు లేని వీధుల్లో కాలు బయటపెడితే ఏ ప్రమాదం ముంచుకొస్తుందనే భయం గుప్పిట్లో ఉండేవారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించుటకు మెరుపులాంటి ఉపాయం తట్టింది గ్రామ ప్రజలకు. గ్రామ సమస్యలను పరిష్కరించే నాయకుని వేట సాగించారు. గ్రామ ప్రజలు తర్జన భర్జన అనంతరం ఒక ఉన్నత విద్యావంతుల కుటుంబంపై దృష్టి సారించారు.

ఆ కుటుంబమే కొత్తపల్లి కుటుంబం:

కొత్తపల్లి మాణెమ్మ, కొత్తపల్లి మాణిక్ రెడ్డి పుణ్య దంపతులకు 5 గురు మగ సంతానంలో మొదటి కుమారుడు మల్లారెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం, రెండవ కుమారుడు సోమిరెడ్డి మెట్రిక్యులేషన్ తో ప్రభుత్వ ఉపాధ్యాయ విధులు నిర్వహించి రిటైరయ్యారు. మూడవ కుమారుడు పెంటారెడ్డి బిఈ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎలెక్ట్రికల్ డిపార్ట్ మెంట్ లో ఎస్ఈ గా విధులు నిర్వహించి రిటైరయ్యారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎత్తి పోతల పథకాల సలహాదారుగా విధులు నిర్వహిస్తున్నారు. నాల్గవ కుమారుడు వెంకట్ రెడ్డి ఎంఈఓ గా విధులు నిర్వహించి రిటైరయ్యారు.

కెరెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ఐదవ సంతానమే కొత్తపల్లి నర్సింహారెడ్డి :

అంతర్జాతీయ మెట్ట పంటల వ్యవసాయ పరిశోధన సంస్థ ( ఇక్రిసాట్) లో 38 సంవత్సరాలు విధులు నిర్వహించి సీనియర్ రీసెర్చ్ మేనేజర్ గా 2018 జూన్ మాసంలో రిటైరయ్యారు.

తాను పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పమే రాజకీయ అరంగేట్రం. గ్రామ ప్రజల కోరిక మేరకు 2019 జనవరిలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాడు. గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరుచుటకు ప్రధానంగా నాలుగు సమస్యలను గుర్తించాడు. తాగు నీటి పరిష్కారం. వీధి దీపాలు ఏర్పాటు చేయడం. భూగర్భ మురికి కాలువల నిర్మాణం చేపట్టడం. ప్రతి వీధిలో సిసి రోడ్లు వేయించడం వంటి సమస్యలతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనుకున్నాడు. కెరెల్లి గ్రామానికి కొండాపూర్, బాచారం గ్రామాలు అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. అన్న పెంటారెడ్డి ఆలోచనలే మార్గదర్శకాలయ్యాయి. మొట్టమొదటగా కెరెల్లి గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించాడు.

తాగు నీటి సమస్య పరిష్కారం :

మిషన్ భగీరథ తాగు నీటిని ఇంటింటికి అందించడం. రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటి గ్రామస్థులకు, రెండవది పాఠశాల విద్యార్థులకు. మినరల్ వాటర్ ప్లాంటుకు అనుబంధంగా ఏటిడబ్ల్యు (ఎనీ టైమ్ వాటర్) మిషన్ మరియు కార్డు పద్ధతి ఏర్పాటు చేసి గ్రామస్థులకు 24/7 గంటల రక్షిత తాగు నీటిని అందుబాటులోకి తెచ్చారు. ఈ సౌకర్యం జిల్లాలోనే ప్రప్రథమం. అంతే కాకుండా రెండు వాటర్ ట్యాంకులను కొత్తగా నిర్మించడం జరిగింది. స్వచ్ఛమైన తాగు నీటిని అనునిత్యం అందిస్తున్నారు.

వీధి దీపాలు :

ప్రతి వీధిలో ఏ ఇంటి సందులో నుండి చూసినా స్పష్టంగా కనబడేటట్లు ఎల్ఈడి బల్బులు విత్ టైమర్లతో ఏర్పాటు చేయించారు.

భూగర్భ మురికి కాలువల నిర్మాణం :

అంతులేని రోగాలకు మూల కారణం మురికి కాలువలు. ఈగలు, దోమలకు ఆవాస కేంద్రాలుగా ఉండి ప్రజలను రోగాల బారిన పడేసేవి. పలు అంటు వ్యాధులు వ్యాపింపచేసేవి. వీటి నివారణకు అన్న కొత్తపల్లి పెంటారెడ్డి ప్రత్యేక ఇంజనీరింగ్ ఆలోచనలతో భూగర్భ మురికి కాలువల నిర్మాణం పూర్తి చేయించిన ఘనత సర్పంచ్ కే దక్కుతుంది.

సిసి రోడ్ల నిర్మాణం :

గ్రామ ప్రవేశ మార్గం నుండి మొదలుకొని గ్రామాంతర్గత ప్రతి వీధిలో ప్రతి ఇంటి గడప వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఏ వీధిలో కూడా ఒక్క వర్షం చుక్క నీరు నిల్వకుండా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం అద్వితీయమని గ్రామస్థులు కొనియాడుతున్నారు. అనుబంధ గ్రామాలలో కూడా తాగు నీటి సమస్య, వీధి దీపాలు, భూగర్భ మురికి కాలువల నిర్మాణం పూర్తయ్యాయి. త్వరలో సిసి రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పథకాలు :

ప్రభుత్వ ఆలోచనల మేరకు గ్రామంలో డంపింగ్ యార్డు, కంపోస్ట్ షెడ్, వైకుంఠధామం, రైతు వేదిక, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామాభివృద్ధికి నిధులు :

దాతల సహాయం, 14వ ఆర్థిక ప్రణాళిక నిధులు, ఎస్ఎఫ్ సి నిధులు, గ్రామ పంచాయతీ పన్నులు మొదలగు నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

గ్రామాభివృద్ధికి ఉత్తమ వార్డు మెంబర్ బహుమతి :

గ్రామం అభివృద్ధి చెందాలంటే వార్డు మెంబర్లలో పోటీ తత్వం ఉండాలి. అప్పుడే వార్డు, మొత్తం గ్రామం అభివృద్ధి చెందుతుందనే వినూత్న ఆలోచనతో ఉత్తమ వార్డు మెంబర్ బహుమతిగా 5,116/- రూపాయలు ప్రకటించారు సర్పంచ్. ఇలాంటి ఆలోచన ఏ గ్రామంలో లేదు.

ఉత్తమ రైతు అవార్డు :

గ్రామీణ వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే రైతులకు మౌలిక వసతులను కల్పించడం ఎంతో అవసరమని సర్పంచ్ గుర్తించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 3 (పానాదులను) ఫార్మేషన్ రోడ్లు నిర్మించడం జరిగింది. ప్రతి సర్వే నంబర్ కు ఫార్మేషన్ రోడ్డు వేయడం, నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించడం, క్రయ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతు బజార్, కూరగాయల నర్సరీ, కోల్డ్ స్టోర్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగపడుతాయని సర్పంచ్ వివరించారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాన్ని తప్పక పాటించాలి. రైతులకు ప్రోత్సాహకంగా ఉత్తమ రైతు అవార్డు ఇచ్చేందుకు సర్పంచ్ తన స్వంత నిధులతో 5,116 రూపాయలు ప్రకటించారు. గత సంవత్సరం బాపనోల్ల మహేందర్ రెడ్డికి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ రైతునే జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయిలో ఉత్తమ రైతుగా ఎంపిక చేయడం కెరెల్లి గ్రామానికి దక్కిన గౌరవం అన్నారు.

ముందు చూపు :

కెరెల్లి గ్రామంలో బ్యాంకు, పోస్టాఫీస్, ఆటస్థలం, చిన్న పిల్లలకు పార్కు, కమ్యూనిటీ హాల్స్ వంటి వాటిని ఏర్పాటు చేయాలనే లక్ష్యం ఉందన్నారు గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి.

అభివృద్ధికి గుర్తింపు :

ఎన్నో నూతన ఆలోచనలతో ఆవిష్కరణలతో, ఇతర గ్రామాలకు గ్రామాభివృద్ధిలో మార్గదర్శిగా ఉన్నందుకు మండల స్థాయిలో గుర్తించి క్రియా శీలక సర్పంచ్ గా ఎంపిక చేయడం జరిగింది.

## అనంత ఉపేంద్ర చేతులు మీదగా నాగభూషణం నియామక పత్రం అందజేత



మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన : జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేంద్ర గౌడ్ చేతుల మీదగా జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా కాసిన నాగభూషణం నియామక పత్రం తీసుకోవడం జరిగింది దీనికి సహకరించిన రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,జిల్లా బిజెవైఎం నాయకులు రామ్ శెట్టి నాగేశ్వరరావు ,బిజెపి జిల్లా కార్యదర్శి మర్స కట్ల స్వర్ణ కార్ మరియు మధిర టౌన్ కమిటీ టౌన్ యువమోర్చా కమిటీ మరియు వివిధ బిజెపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ చిత్తశుద్ధితో నిబంధనలతో అంకితభావంతో పని చేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా మీ అందరికీ హామీ ఇస్తున్నా అన్నారు రు.

## ఉమ్మడి జిల్లాలో నేడు పొంగులేటి పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 29, ప్రజాపాలన : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేడు (బుధవారం) మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ ఇంఛార్జి తుంబూరు ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటలకు దంతాలపల్లి మంగలం రేవుణి, ఉదయం 10 గంటలకు లక్ష్మీదేవి మండలం చింతలపల్లె, సాయంత్రం 4 గంటలకు చంద్రుగొండె, 5.30 గం.లకు జూలూరు పాడు, 7 గం.టలకు సుజాతనగర్, రాత్రి 7.30గం.లకు పాల్వంచ పట్టణంలో శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. మాజీ ఎంపీ పర్యటనలో భాగంగా పలు కారణాలతో చనిపోయిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఆయా కుటుంబాలను ఓదారుస్తారు. పలువురు కార్యకర్తలు, అభిమానుల కుటుంబాల్లో జరిగే శుభకార్యాలో పాల్గొంటారు. మాజీ ఎంపీ పొంగులేటి పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని క్యాంపు కార్యాలయ ఇనాఛార్జి తంబూరు ప్రభాకర్ రెడ్డి కోరారు.



## ఉపాధ్యాయ సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు మంద సైదులు శీలం నరసింహారావు

మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :తమ సమస్యల సాధన కోసం శాంతియుత పంథాలో ఈరోజు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లో జరిగే మహాధర్నాకు హాజరయ్యే యూటీఎఫ్ నాయకులను పోలీసులు ముందస్తుగా రాత్రివేళ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు సిపిఎం పార్టీ కార్యదర్శి మంద సైదులు, పట్టణ కార్యదర్శి శీలం నరసింహారావు తెలిపారు. మధిర పోలీసు స్టేషన్ నందు అరెస్ట్ అయిన నాయకులను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని మాది ఉపాధ్యాయ ఉద్యోగ ఫ్రెండ్లీ అని చెప్పిన ప్రభుత్వం ఏ ఒక్క సమస్యా పరిష్కరించనందునే ఈరోజు రోడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని వారు విమర్శించారు..రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడటం తప్పా? అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగ ఉపాధ్యాయులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల పక్షాన పోరాడటానికి సీపీఎం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు పిలుపునిచ్చారు.సంఘీభావం ప్రకటించిన వారిలో సీఐటీయూ జిల్లా నాయకులు రాధా కృష్ణ,మురళి,%వాఖీ×% డివిజన్ కార్యదర్శి వడ్రానపు మధు తదితరులున్నారు.





## పదోన్నతులు,బదిలీలకై ఉపాధ్యాయుల ఆందోళనలతో దద్దరిల్లుతున్న ధర్నా చౌక్

మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, తదితర దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల సాధనకై లిఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (%ఖుూాజ%)లి దశలవారీ పోరాటం లో భాగంగా ఈరోజు ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న మహాధర్నా శిబిరం ఉపాధ్యాయుల నినాదాలతో మార్మోగింది. ఈ శిబిరంలో లిఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డిలి మాట్లాడుతూ ఉవ్వెత్తున ఎగసిన ఈ ఉద్యమాన్ని చూసైనా ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు విడనాడాలని కోరారు.ప్రభుత్వ నిర్బంధ కాండ ను ఎదిరించి మరీ హాజరై పోరాట స్ఫూర్తి రగిల్చిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.ఈ మహాధర్నా పోరాటానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరయ్యారులిమధిర కేంద్రం నుంచి %ఖుఛీ% జిల్లా కార్యదర్శి రావిరాల లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ వలిలి నాయకత్వం లో %ఖుఛీ% అసోసియేట్ అధ్యక్షులు భీమశంకరరావు, ఆడిటర్ శ్రీరామమూర్తి,కార్యదర్శి సురేష్, చైతన్య తదితరులు హాజరయ్యారు.

## ఇండియాలో ప్రాణాంతక కరోనా మ్యుటేషన్‌కు ఛాన్స్

(మొదటిపేజీ తరువాయి)

టీకాలు పనిచేస్తాయి..

బ్రిటన్, దక్షిణ ఆఫ్రికాలో నమోదు అయిన కొత్త రకం కరోనా వైరస్‌కు చెందిన వేరియంట్లపై కోవిడ్ టీకాలు పనిచేస్తాయని భారత ప్రభుత్వం సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ కే విజయ్ రాఘవన్ తెలిపారు. కొత్తగా వ్యాప్తిస్తున్న కరోనా వేరియంట్లను.. కోవిడ్ టీకాలు అడ్డుకోలేవన్న విషయంలో ఎటువంటి ఆధారాలు లేవని ఆయన అన్నారు. లింగం ఆధారంగా కోవిడ్ కేసులను విశ్లేషిస్తే, పురుషుల్లో 63 శాతం, మహిళల్లో 37 శాతం కరోనా కేసులు నమోదు అయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 30, డిసెంబరు 2020

# మోదీ బాటలో కేసీఆర్..!

పీవీ నరసింహారావు, వాజపేయి మార్గంలోనే ప్రధాని మోదీ ప్రజలకు మేలు చేయాలని భావించారు. వ్యవసాయ సంస్కరణలను అమలు చేయడం ద్వారానే రైతులకు మంచి ప్రయోజనాలు చేకూరుతాయని ఆయన విశ్వసిస్తున్నారు. మోదీ చేపట్టిన సంస్కరణలు 1991లో పీవీ ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలతో సమానమని వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ మాజీ చైర్మన్ అశోక్ గులాటీ అభివర్ణించడంలో అతిశయోక్తి లేదు.కొంతమందికి జ్ఞానోదయం త్వరగా కలుగుతుంది. మరికొంతమందికి ఆలస్యంగా కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత జ్ఞానోదయం కలిగినట్లుంది. కేంద్రం ప్రవేశపెట్టిన వ్యవసాయ చట్టాలు రైతులకు ఎంతో నష్టం చేకూరుస్తాయని, వ్యవసాయం కార్పొరేట్ల చేతుల్లోకి పోతుందని తీవ్రంగా విమర్శించడమేగాక కేసీఆర్ 'ఇవి బిల్లులు కావు, చక్కెర పూసిన టాబ్లెట్లు (సుగర్ కోటెడ్ పిల్స్)' అని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో ఈ బిల్లులను బలంగా వ్యతిరేకించాలని ఆయన టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావును ఆదేశించారు. ఆ తర్వాత వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా తెలంగాణ అంతటా బంద్‌కు పిలుపునిచ్చి తన కుమారుడు కేటీఆర్, కుమార్తె కవితలతో పాటు మంత్రులు, నేతలతో బంద్ అమలు చేయించేందుకు ప్రయత్నించారు. ఈ బంద్‌ను ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించడంతో కేసీఆర్ ఖంగు తిన్నట్లు కనిపించింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలతో సమావేశమయిన తర్వాత కేసీఆర్ కళ్లు మరింత తెరిచినట్లు స్పష్టమవుతోంది. నిన్న మొన్నటి వరకూ నియంత్రణ సాగు పేరుతో కేసీఆర్ ఫలానా పంట మాత్రమే వేయాలంటూ రైతుల పట్ల నియంతలాగా వ్యవహరించారు. కేసీఆర్ వైఖరి వల్ల అకాల వర్షాలు పడి ప్రత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అదే విధంగా తెలంగాణ సన్నాల పేరుతో 50 లక్షల ఎకరాల్లో వరిని పండించాలని ఆదేశించారు. మక్కలు వేయవద్దని హుకుం జారీ చేశారు. తన మాట వినని వారికి రైతు బంధు క్రింద సహాయం చేయబోమని ప్రకటించారు. ఇప్పుడు మద్దతు కొనుగోళ్ల ద్వారా తమకు రూ.7,700 కోట్ల నష్టం వచ్చిందని, ఇకనుంచి తాము పంటలు కొనుగోలు చేయబోమని, మీ ఇష్టం వచ్చిన చోట పంట అమ్ముకొమ్మని చెబుతున్నారు. సరే, ఇప్పటికైనా కేసీఆర్కు జ్ఞానోదయం నిజంగా కలిగి కేంద్ర చట్టాల ప్రాధాన్యతను గుర్తించి వాటిని అమలు చేయాలని నిర్ణయించడం స్వాగతించాల్సిన విషయమే. అయితే కేసీఆర్ పాత చరిత్ర నేపథ్యంలో ఎన్ని సార్లు మడమ తిప్పారో, ఎన్ని సార్లు మాట మార్చారో ప్రజలకు తెలియనిది కాదు కనుక ఆయన ప్రతి అడుగునూ ప్రజలు నిశితంగా గమనిస్తూనే ఉంటారు. కేసీఆర్ లాగా ప్రధాని మోదీ రైతులను శాసించడమో, లేక వారిని గాలికి వదిలివేసి చేతులు దులుపుకోవాలనుకోవడమో చేయడం లేదు. మద్దతు ధర ఉంటుందని, ఆహార ధాన్యాల సేకరణ ఆగదని స్పష్టం చేస్తూనే రైతుకు స్వేచ్ఛగా అమ్ముకునేందుకు విస్తృత అవకాశాలు, అద్భుతమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని మోదీ బలంగా నిర్ణయించుకున్నారు. కర్ణాటకలో జనతాదళ్ (ఎస్) నేత కుమార స్వామి కూడా సాగు చట్టాలపై మాట మార్చి రైతులు ఈ చట్టాల విషయంలో స్వేచ్ఛా దృక్పథంతో ఆలోచించాలని అన్నారు. రైతులను విష వలయం నుంచి తప్పించి వారికి సంక్షేమాన్ని కలిగించే విషయంలో ఈ చట్టాలతో చేసే ఏ ప్రయోగాలకైనా మనం సిద్ధ పడాలని కుమార స్వామి అనడం దేశ వ్యాప్తంగా మోదీ వ్యతిరేకుల్లో ఏర్పడుతున్న పునరాలోచనకు సంకేతంగా మనం భావించవచ్చు. బిజేపీయేతర పార్టీల్లో బిజెడి, అన్నాడిఎంకెతో పాటు ఇప్పుడు టీఆర్ఎస్, జనతాదళ్ (ఎస్) కూడా సాగు చట్టాలకు అనుకూలంగా మారాయి. వ్యవసాయమంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో చర్చలు జరిపిన తర్వాత ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పది రైతు సంఘాలు 'అఖిల భారత కిసాన్ సమన్వయ కమిటీ' పేరుతో సాగు బిల్లులకు తమ మద్దతును ప్రకటించడం సంతోషకరమైన పరిణామమే. సంస్కరణలు అమలు చేసేవారు దూర దృష్టితో ఆలోచించి, అనేకమంది ఆర్థిక వేత్తలను సంప్రదించి ముందడుగు వేస్తారు. పీవీ నరసింహారావు అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలే అనేక మంది వాటిని వ్యతిరేకించారు. వామపక్షాల ప్రేరణతో అర్జున్ సింగ్ ఉత్తరాల మీద ఉత్తరాలు రాశారు. పీవీ గద్దె దిగిన వెంటనే అర్జున్ సింగ్ సోనియా శిబిరంలో చేరిపోయారు. ఇవాళ దేశం అంతా సంస్కరణల ఫలితాలను అనుభవిస్తున్న తర్వాత తావే ఆ సంస్కరణలను ప్రవేశపెట్టామని కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారు. అదే పీవీ వ్యవసాయ సంస్కరణలను కూడా ప్రవేశపెట్టారన్న విషయం వారికి తెలియనిది కాదు. అంతర్జాతీయ వర్తక నిబంధనలకు అనుగుణంగా 'గాట్' (జనరల్ అగ్రిమెంట్స్ ఆన్ ట్రేడ్ అండ్ టారిఫ్) ఒడంబడికపై పీవీ ప్రభుత్వం సంతకాలు చేయాలని నిర్ణయించినప్పుడు కూడా వేలాది రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేసి ఒప్పంద ముసాయిదా పత్రాలను చింపి దగ్ధం చేశారు. రైతుల ప్రయోజనాలకు ఎటువంటి నష్టం చేకూరనిచ్చే ప్రసక్తి లేదని పీవీ నరసింహారావు నాడు పార్లమెంట్‌లో హామీ ఇచ్చారు. అంతర్ రాష్ట్ర వర్తక ఆంక్షలను కూడా ఆయన సడలించారు. ఇదే విషయాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హైదరాబాద్‌లో జరిగిన ఒక పుస్తకావిష్కరణ సభలో వెల్లడిస్తూ వ్యవసాయ సంస్కరణలకు నాంది పలికింది కూడా పీవీయేనని స్పష్టం చేశారు. 2005లో 'వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ'లను కాంగ్రెస్ ప్రభుత్వమే రద్దు చేసింది. దేశమంతటా ఈ కమిటీలను రద్దు చేస్తామని నాడు రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని హర్యానాలో భూపేంద్ర సింగ్ హూడా ప్రభుత్వం అమలుపరచింది. ఇవాళ పంజాబ్‌లో కమిషన్ ఏజెంట్లు, వారిచ్చే కమీషన్లపై ఆధారపడుతున్న పంజాబ్ ప్రభుత్వం రైతుల నిరసనకు నిధులు, వసతులు కల్పిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కేంద్రమే పంజాబ్‌లో వరిధాన్యాన్ని గత ఏడాది రూ.వేయి కోట్ల మేరకు మధ్య దళారులకు చెల్లించి కొనుగోలు చేసిందంటే ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఎలాంటి మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతులకు నేరుగా అమ్ముకునే అవకాశం కల్పిస్తే వారికి అధికంగా గిట్టుబాటు అవుతుందని మోదీ విశ్వసించడంలో తప్పేమున్నది? ఒక లక్ష్యం, ఒక దృక్పథం ఉన్నందువల్లే అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మోదీ 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానంటూ ప్రకటిస్తున్నారు. తాజాగా 'మన్ కీ బాత్' పేరుతో ఆయన దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో కశ్మీర్ లో కుంకుమ పువ్వుకు అంతర్జాతీయ మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉన్నదో వివరించారు.పీవీ నరసింహారావు, వాజపేయి మార్గంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ప్రజలకు మేలు చేయాలని భావించారు. వ్యవసాయ సంస్కరణలను అమలు చేయడం ద్వారానే రైతులకు మంచి ప్రయోజనాలు చేకూరుతాయని ఆయన విశ్వసించినందువల్లనే దృఢ చిత్తంతో సంస్కరణలను అమలు చేయాలని నిర్ణయించారు. అందుకే మోదీ చేపట్టిన సంస్కరణలు 1991లో పీవీ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో సమానమని వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ మాజీ చైర్మన్ అశోక్ గులాటీ అభివర్ణించడంలో అతిశయోక్తి లేదు. రాజకీయాల్లో విధానాల పట్ల విభేదాలు ఉండడం సహజమే కాని ఒక సారి మెజారిటీ ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఒక పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి దేశ విధానాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుందని ప్రతిపక్షాలు గ్రహించి తమ అభిప్రాయభేదాలను ఒక స్థాయి వరకే పరిమితం చేసుకోవాలి.

కేసీఆర్, కుమారస్వామి తదితరులకు ఆలస్యంగా ఈ వివేకం ఏర్పడింది. మిగతా వారికి కూడా ఆ వివేకం ఏర్పడక తప్పదు.

కొంత మందికి జ్ఞానోదయం త్వరగా కుగుతుంది. మరికొంతమందికి ఆస్యంగా కుగుతుంది. తెంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రగా విమర్శించడమేగాక కేసీఆర్ 'ఇవి బ్లిు కావు, చక్కెర పూసిన టాబ్లెట్లు (సుగర్ కోటెడ్ పిల్స్)' అ " వ్యాఖ్యా య"ంచారు. పార్లమెంటులో ఈ బ్లిను బంగా వ్యతిరేకించా" ఆ యన టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావును ఆదేశించారు. ఆ తర్వాత వ్యవసాయ చట్టాకc వ్యతిరేకంగా తెంగాణ అంతటా బందగా ప్రతిఘటించడంతో కేసిఆర్ ఖంగు తిన్నట్లు క"పించింది. ప్ర ధcc మోదీ, హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయిన తర్వాత కేసీఆర్ కళు మరింత తెరిచినట్లు స్పష్టమవుతోంది. cన్న మొన్నటి వరకూ cయంత్రణ సాగు పేరుతో కేసీఆర్ ఫలానా పంట మాత్రమే వేయాంటూ రైతు పట్ల " యంతలాగా వ్యవహరించారు. కేసీఆర్ వైఖరి వ్ల అకా వర్షా పడి ప్రత్తి రైతు తీవ్రంగా నష్టపోయారు. అదగా తెంగాణ సన్నా పేరుతో 50 క్ష ఎకరాల్లో వరి " పం డించా" ఆ దగోళ్ల దగో చేయబోమ ", మీ ఇష్టం వచ్చిన చోట పంట అమ్ముకొమ్మ ్" చెబ ఁతున్నారు. సరే, ఇప్పటికైనా కేసీఆర్కు జ్ఞానోదయం cజంగా కలిగి కేంద్రగుర్తించి వాట" అము చేయ ా" " ర' యించడం స్వాగతించాల్సిన విషయమే. అయితే కేసీఆర్ పాత చరిత్ర నేపదగునూ ప్రజు "శితంగా గ మ " స్తూనే --ంటారు. కేసీఆర్ లాగా ప్రధcc మోదీ రైతును శాసించడమో, లేక వారిc గాలికి వదిలివేసి చేతు దగదc స్పష్టం చేస్తూనే రైతుకc స్వేచ్ఛగా అమ్ముక" నేందగా " ర' యించుక" న్నారు.

# అవినీతి ప్రక్షాళన ఎలా?

అధికార వ్యవస్థలో అవినీతి ప్రక్షాళనకు ఉద్దేశించిన సంస్కరణలు ఎప్పుడు సఫలమవుతాయి? పై స్థాయిలో ప్రభుత్వం, కింది స్థాయిలో ప్రజలు దృఢసంకల్పంతో పటిష్ఠంగా వ్యవహరించినప్పుడు మాత్రమే వ్యవస్థలో మేలు మార్పులు సంభవిస్తాయి. సుపరిపాలన సుసాధ్యమవుతుంది.

వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను అమలుపరచడం ప్రారంభమైన తరువాత దొంగ వ్యాపారాలు పెరిగిపోతాయని, అంతటా నల్ల బజారు విలసిల్లగలదనే భయాన్ని ఈ వ్యాసకర్త ఐదు సంవత్సరాల క్రితం వ్యక్తం చేశాడు. జీఎస్టీ అమలులోకి రాకముందు అక్రమ వ్యాపారి ముగ్గురు అధికారులను 'మంచి' చేసుకోవలసి ఉండేది. వారు– ఎక్సైజ్, అమ్మకం, రవాణా పన్ను అధికా రులు. జీఎస్టీతో ముగ్గురికి బదులుగా ఒకే ఒక్క అధికారితో 'సత్సంబంధాలు' నెరపితే సరిపోతుంది. మరి ఈ సౌలభ్యం, దేశ ఆర్థిక వ్యవస్థలో అక్రమ లావాదేవీలు మరింతగా పెచ్చరిల్లిపోయేందుకు దారి తీయలేదూ?

అధికారయంత్రాంగంలో అవినీతిని నియంత్రించేందుకు ప్రభుత్వం పలు పటిష్ఠ చర్యలను అమలుపరిచింది. అత్యం త ప్రభావశీల చర్య అవినీతికి పాల్పడిన అధికారులతో బలవంతంగా ఉద్యోగ విరమణ చేయించడం. అయితే, ఐఏఎస్ అధికారులు తమ శ్రేణుల్లో అవినీతిపరుల ను గుర్తించడానికి సుముఖత చూపడం లేదు!

మనం భిన్నంగా ఆలోచించవలసి ఉంది. 'ప్రాతినిధ్యం, అందుబాటు, సమధర్మం, న్యాయవర్తన' గురించి అమెరికా వ్యవస్థాపకులు విశేష శ్రద్ధ చూపడం వల్లే అమెరికా ప్రభుత్వ యంత్రాంగంలో ఆ నాటి నుంచి ఈనాటికీ అవినీతి స్వల్ప స్థాయిలో ఉంటుందని ప్రొఫెసర్ జాన్ జోసెఫ్ వాల్లిస్ (మేరీల్యాండ్ విశ్వవిద్యాల యం) పేర్కొన్నారు. ప్రభుత్వ నిరంకుశత్వా నికి వ్యతిరేకంగా ప్రజలకు సంపూర్ణ సాధికారత కల్పించాలని అమెరికా రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారు. సివిల్ సర్వెంట్లకు ప్రాధాన్యమిస్తూ అవినీతి వ్యతిరేక చర్యలు సాధించిన లేక సాధించని ఫలితాలను ఇటీవల 'వరల్డ్ డెవలప్‌మెంట్'లో వెలువడిన ఒక వ్యాసం సమగ్రంగా సమీక్షించింది. ఈ అధ్యయ నంలో సివిల్ సర్వెంట్ల తీరుతెన్నులను నిశితంగా పరీక్షించారు. అవినీతి నిరోధక సంస్థల (మన పోలీసు శాఖ, కేంద్ర నిఘా సంఘం లాంటివి) పని తీరు ప్రభావశీ లంగా లేదని ఆ అధ్యయనంలో వెల్లడ యింది. అయితే 'అవినీతి తనిఖీ' (కరప్షన్ ఆడిట్– చట్టాలు, నిబంధనలను ఒక సంస్థ ఏ మేరకు పాటిస్తుందనే విషయమై స్వతంత్ర, విశ్వసనీయ మదింపునకు ఆ సంస్థ ఖాతాలు, వ్యాపార ప్రక్రియలు, సిబ్బంది పనితీరును అంతర్గత లేదా బాహ్య వ్యక్తులు, సంస్థలు పరీక్షించడం) మంచి ఫలితాలను సాధించినట్టు ఆ అధ్యయనం స్పష్టం చేసింది. సివిల్ సర్వెంట్, వ్యాపారస్థుడు పరస్పరం సహకరించుకుంటున్నందువల్లే అవినీతి జరగడం కద్దు. లంచం ఇచ్చినవాడు –పుచ్చుకున్న వాడి మధ్య వివాదం తలెత్తినప్పుడు మాత్రమే సదరు బాగోతాలు అవినీతి నిరోధక సంస్థల దృష్టికి వచ్చి, వాటిపై దర్యాప్తునకు పూనుకోవడం జరుగుతోంది. అవినీతి తనిఖీ ప్రక్రియలో, అందుకు భిన్నంగా ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఒక అధికారి తనిఖీ చేస్తాడు. తమకు




ముడుపులు ముట్టేంతవరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు తమ వద్దకు వచ్చిన ఫైళ్ళ విషయంలో ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వారికి విధిగా ముడుపులు చెల్లించినపుడే ఆ ఫైళ్ళను పరిశీలించేందుకు సుముఖత చూపుతారు. ఒక నిర్దిష్ట అధికారి వద్దకు చేరిన ఫైళ్ళు ఎంత త్వరగా పరిశీలన, నిర్ణయానికి అర్హమవుతున్నాయనే విషయాన్ని నిశితంగా పరీక్షించడం ద్వారా ఒక ప్రభుత్వ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందనేది స్పష్టమవుతుంది. అవినీతి నియంత్రణలో మీడియా, పౌరసమాజాల పాత్ర కీలకమైనదని ప్రొఫెసర్ ఇర్కొల్ డిసౌజా (ఐఐఎమ్, అహ్మదాబాద్) అన్నారు. న్యాయవ్యవస్థను కూడా నేను ఆ జాబితాలో చేర్చుతాను. అధికార యంత్రాంగంలో అవినీతిని మీడియా, పౌర సమాజం గుర్తించగలుగు తాయి. పోలీసు అధికారుల అక్రమాలను పియుసిఎల్ బహిర్గతం చేసిన విషయం విదితమే.

క్లాస్ 'ఏ' అధికారుల విధుల నిర్వహణను ప్రభుత్వేతర వ్యక్తులతో మూల్యాంకనం చేయించాలని ఐదో వేతనసంఘం నిర్దేశించింది. ఇందుకు పటిష్ఠచర్యలు చేపట్టిన తరువాతనే సిబ్బంది వేతనభత్యాల విషయమై తమ సిఫారసులను అమలుపరచాలని ఆ వేతనసంఘం స్పష్టం చేసింది. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండడం, అవినీతి తనిఖీ, మీడియా, పౌర సమాజం, న్యాయవ్యవస్థకు మరింత సాధికారత కల్పించడం... ఈ సూచనలన్నిటిలోని సామాన్యాంశం స్వతంత్ర వ్యక్తులకు సాధికారిత కల్పించడమే. అవినీతికి పాల్పడిన అధికారులను బలవంతంగా ఉద్యోగ విరమణ చేయించడం వంటి ఉన్నతస్థాయి నుంచి చేపట్టే దండనచర్యలకు అవినీతి తనిఖీ పూర్తిగా భిన్నమైనది. ప్రభుత్వం పై నుంచి చేపట్టే చర్యల విషయంలో ఎంత చిత్తశుద్ధితో వ్యవహరించినప్పటికీ అవి నిష్ప్రయోజనమైపోతున్నాయి.

స్వతంత్ర పర్యవేక్షణకు ఆస్కారం కల్పించడంలో ఉన్న సమస్యేమిటంటే అవినీతి పరులైన అధికారులే కాకుండా సామాన్య ప్రజలు సైతం ప్రభుత్వ విధానాలు, చర్యలపై నిశితప్రశ్నలు లేవనెత్తుతారు. ఒక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ జారీ చేసిన ఒక తప్పుడు చలానాకు వ్యతిరేకంగా ఒక పౌరుడు కేసు దాఖలు చేయవచ్చు. అయితే అదే పౌరుడు మోటార్ వాహనాల చట్టంలోని లొసుగుల విషయాన్ని ప్రశ్నించగలుగుతాడు. లేదా న్యాయవ్యవస్థ సంబంధిత ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తుంది. ఈ కారణంగా ప్రజల ప్రాతినిధ్యాన్ని మెరుగుపరిచేందుకు, అవినీతి తనిఖీలను నిర్వహించేందుకు, మీడియా, పౌర సమాజం, న్యాయవ్యవస్థ కు మరింత సాధికారత కల్పించేందుకు లేదా అధికారుల విధి నిర్వహణ తీరుతెన్నులను బాహ్య సంస్థలు లేదా ప్రభుత్వేతర వ్యక్తుల చేత మూల్యాంకనం చేయించేందుకు ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి. ఇది, అమెరికా రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించిన పద్ధతులకు విరుద్ధమైనది. అధికార వ్యవస్థ లో అవినీతి నియంత్రణలో స్వతంత్ర వ్యక్తుల పాత్రను తగ్గించేందుకు ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఫలితంగా అవినీతిపరులైన అధికారులపై చర్యలు వ్యర్థమవుతున్నాయి. ఉదాహరణకు, అవినీతిపరులైన జీఎస్టీ అధికారులకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసే సాధికారితను ట్రక్ యజమానుల సంఘానికి కల్పించారను కోండి. ఆ సంఘం మోటార్ వాహనాల చట్టంలోని నిర్దిష్ట నిబంధనలను సైతం ప్రశ్నించే అవకాశం ఎంతైనా ఉంది.

అవినీతికి పాల్పడిన అధికారులతో బలవంతంగా ఉద్యోగ విరమణ చేయించడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వం అధికార యంత్రాంగం తీరుతెన్నులను ఏ మాత్రం మెరుగుపరచలేదు. 'ఏం చేయాలి? మేం చాలా మంది పోలీసు అధికారులను బర్తరఫ్ చేశాం. అయినా వాళ్లు విధులు నిర్వహిస్తున్న తీరులో ఎటువంటి మార్పులేదు' అని ఉత్తరప్రదేశ్ మంత్రి ఒకరు వాపోయారు. పీయుసిఎల్ సహాయాన్ని ఆయన తీసుకుని ఉండాల్సిందని నేను అభిప్రాయపడుతున్నాను. అధికార వ్యవస్థలో అవినీతి ప్రక్షాళనకు ఉద్దేశించిన సంస్కరణలు ఎప్పుడు సఫలమవుతాయి? పై స్థాయిలో ప్రభుత్వం, కిందిస్థాయిలో ప్రజలు దృఢసంకల్పంతో పటిష్ఠంగా వ్యవహరించినప్పుడు మాత్రమే వ్యవస్థలో సరైన మార్పులు సంభవిస్తాయి. సుపరిపాలన సాధ్యమవుతుంది. ఇప్పుడు ప్రభుత్వం ముందు రెండే రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఒకటి,– అవినీతితో అంటకాగడం. దీనివల్ల అధికారాన్ని పూర్తిగా కోల్పోవలసివస్తుంది. రెండు,– తన విధానాలను ప్రశ్నించేందుకు ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛనివ్వాలి. అయినప్పటికీ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఆస్కారముంటుంది.

## శ్రీ మహా విష్ణు సమేత వైభవలక్ష్మి శివ పంచాయతన ఆలయ శిఖరములు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : శ్రీ మహా విష్ణు సమేత వైభవలక్ష్మి శివ పంచాయతన ఆలయశిఖరములు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు బుధవారం నిర్వహింపబడునని ఆలయ అర్చకుడు విక్రం పంతులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్ధసాధికే శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే ఆర్యోక్తిని ఉటంకిస్తూ ప్రమాద శార్వరి నామ సంవత్సరం మార్గశిర బుధవారం 30 డిసెంబర్ 2020న ఉదయం 9 గంటల నుండి కార్యక్రమాలు నిర్వహించబడును అని తెలిపారు. గణపతి పూజ పుణ్యాహవాచనం, మాతృకాదేవతా స్థాపన, ముఖ్య కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠాపన, జలాధివాసం, నవగ్రహ హెూమం, ధాన్యాదివాసం, గణపతి హెూమం, స్నపనం, చతుష్పదబలి, శయ్యాదివాసం, ఆవాహన దేవత హవనములు, లఘు పూర్ణాహుతి, మంగళ హారతి మూడు గంటలకు తీర్థప్రసాద వితరణ జరుగును అన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు స్థాపిత మంటప దేవత హవనములు పిండికా న్యాసము. ఉదయం 11 గంటల 7 నిమిషాలకు పునర్వసు నక్షత్ర యుక్త కుంభ లగ్నం సుముహూర్తము గజ స్థంభం యంత్ర ప్రతిష్ఠ శిఖర ప్రతిష్టాపన ప్రాణప్రతిష్ఠ. ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వైభవలక్ష్మి డోలారోహణం. మధ్యాహ్నం 12 గంటల ఆరు నిమిషాల కు మీన లగ్న సుముహూర్తమున శివపార్వతుల శాంతి కల్యాణ ఉత్సవం. మధ్యాహ్నం ఒంటిగంటకు మహా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ జరుగునని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులు అందరూ మాస్కులు ధరించి రావాలని తెలిపారు.

## ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిధిలోని కోటపల్లి మండలానికి చెందిన బీరోల్ గ్రామ సర్పంచ్ సూర్యకళ మాణిక్యం ఆధ్వర్యంలో గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదింటి ఆడపిల్లల అవసరాలకోసం ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దరఖాస్తు చేసిన కొద్ది రోజులలోనే ఆ దరఖాస్తు ఫారాలను పరిశీలించి రూ.1,00,116 ఆర్థిక సాయం వధువు తల్లి పేరుమీద ఉన్న బ్యాంకు ఖాతాలో జమచేస్తారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాంచెంద్రా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు సాయన్న(సత్యం), మండల పార్టీ అధ్యక్షులు అనిల్, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఎంపిటిసి బందయ్య, సర్పంచులు, ఎంపిడిఒ లక్ష్మి నారాయణ, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ



మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :29-12-2020 మంగళవారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు కరోనా ప్రభావాన్ని అరికట్టడంలో భాగంగా మధిర మునిసిపాలిటీ ఉన్న శానిటేషన్ సిబ్బందికి వాసవి ట్రస్ట్ బెంగుళూరు వారి సహకారముతో 200 మాస్కులు వాసవి ట్రస్టు మధిర బాధ్యులు కుంచం కృష్ణా రావు ఆధ్వర్యంలో పంపిణీ చేయటం జరిగింది.. వాసవి ట్రస్ట్ మధిర బాధ్యులు, వికాస తరంగిణి చైర్మన్ కుంచం కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ కమిషనర్ అంబటి రమాదేవిగారు, మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత గారి చేతుల మీదుగా మాస్కులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ మధిర బాధ్యులు వికాస తరంగిణి చైర్మన్ కుంచం కృష్ణారావు, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్ రావు, మధిర సేవా సమితి ఉపాధ్యక్షుడు కోమటిడి శ్రీనివాసరావు, వాసవి ట్రస్ట్ కార్యదర్శి రాయపూడి రమేష్, మధిర మాజీ ఉపసర్పంచ్ దోకుపటి సత్యంబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోండేల సూర్యప్రకాశరావు, దాచేపల్లి రాము, దొసపాటి కల్యాణ్, నాళ్ళ భాను చందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం

### బిజెపి జిల్లా నాయకులు కోనా. నరసింహారావు



మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :గత రాత్రి మధిర పోలీసులు ఈరోజు తలపెట్టిన ధర్నా లో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళుతున్న ఉపాధ్యాయ మిత్రులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచగా విషయం తెలిసి వారికి సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు నరసింహారావు ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరున్నర సంవత్సరాలు అయినది, ఇంతవరకు ఉపాధ్యాయులు అడుగుతున్న ప్రమోషన్లు కానీ,విద్య శాఖ లోని ఖాళీలు భార్తిచేయడం కానీ కెసిఆర్ ప్రభుత్వం చేయలేదు దీనికి నిరసనగా అనేక ఆందోళనలు చేపట్టినా ఫలితం లేదు. 2018 లో నూతన పీ ఆర్ సీ కోసం త్వరిత గతిన పూర్తిచేయాలనీ త్రిసభ్య కమిటీని వేసి మూడు నెలలలో పూర్తి చేయాలని చెప్పి నేటికి 31 నెలలు కావస్తుంది ఇంకా కమిటీ రిపోర్ట్ ను సమర్పించలేదని కాలయాపన చేస్తుంది. ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రమోషన్ ల కోసం,పీ ఆర్ సీ కోసం కళ్ళు కాయలు కాసేలాఎదురుచూసిన కెసిఆర్ లాంటి నియంత పాలనలో ఎదురుచూపాల కంటే పోరాటమార్గమే సరైందని భావించి అన్ని సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి ఈ నెల 29 న హైదరాబాద్ లో పెద్ద ఎత్తున ధర్నా చేయాలని బయలుదేరితే దుర్మార్గంగా ఉపాధ్యాయు లను అరెస్ట్ చేయడాన్ని బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అరెస్టుల మీదచూపే శ్రద్ధ వారి సమస్యలు పరిష్కరించడంలో చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : పట్టణ అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన 27వ వార్డు, శివారెడ్డిపేట్ కు చెందిన 4వ వార్డులలో పలు అభివృద్ధికి పనులను ప్రారంభించుటకు వార్డు కౌన్సిలర్లు హీరెకార్ సురేష్, నజ్రీన్ షరీఫ్ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో పట్టణ అభివద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు పోస్ట్ ఆఫీస్ గల్లీలో రూ.3 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం, 4వ వార్డుకు చెందిన శివారెడ్డి పేట్ లో వైకుంఠ ధామానికి 5 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం దత్త జయంతి సందర్భంగా టీఆర్ఎస్ నేత కడియాల వేణుగోపాల్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు శివారెడ్డి పేట్ లోని దత్తాత్రేయ దేవాలయంలో దత్తాత్రేయుడి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, కమిషనర్ భోగేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, టీఆర్ఎస్ నేతలు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణి సహిత పాండురంగ స్వామి వారి 29 వ వార్షికోత్సవం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : స్వస్తి శ్రీ శార్వరి నామ సంవత్సరం మార్గశిర బహుళ పాడ్యమి గురువారం 31 డిసెంబర్ 2020 న పూజ్య పాదులు కీర్తిశేషులు లక్ష్మీ కాంత రావు బాబా దివ్య ఆశీస్సులతో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు సుప్రభాతం, స్వామివార్లకు అభిషేకము అర్చన. ఉదయం 9 గంటల 11 నిమిషాలకు శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి వారి దివ్య కళ్యాణ మహెూత్సవం. ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు సామూహిక గీతా పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం. మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు ధార్మిక ప్రవచనం ఉంటుందన్నారు. మహా ప్రసాద స్వీకారం భజనలు జరుగునని తెలిపారు. భక్త మహాశయులెల్లరు మహిమాన్వితమైన దివ్య క్షేత్రమునకు విచ్చేసి భగవత్ కార్యక్రమంలో భాగస్వాములై తీర్థప్రసాదాలు స్వీకరించి చాలని కోరారు. ఈ ఉత్సవంలో శ్రీ రామ మందిరం భజన మండలి వికారాబాద్, ఆలంపల్లి, పూడూర్, మహిళ భజన మండలి కేశవ పల్లి, పులుసుమామిడి, ఉమ్మెంతాల, నవాబ్ పేట, సోమనగుర్తి, కంకల్, చన్గోముల్ తదితర గ్రామాల భజన మండళ్ళు పాల్గొంటాయన్నారు. ఉత్సవ నిర్వాహకులు కీర్తి శేషులు మోనిగారి నారాయణ ధర్మపత్ని రామలక్ష్మి కుమారులు మోనిగారి పండరినాథ్, సంతోష్, శ్రీనివాస్ లు.

## కిష్టాపూర్ సర్పంచ్ అక్రమాలపై విచారణ జరిపించాలి

### డి పి ఓ కు కు వార్డు మెంబర్ల వినతి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్29, ప్రజాపాలన :రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాగం జమున అక్రమాలపై విచారణ జరిపించాలని ఆ పంచాయతీ కి చెందిన 6గురు వార్డ్ మెంబర్లు మంగళవారం కలెక్టర్ డ్రాప్ బాక్స్ లో విన్నవించి, అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రమేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఇప్పటి వరకు 23 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు రికార్డ్స్ ఉన్నాయని వాటికి సంబంధించి పంచాయతీ పరిధిలో ఒక్క పని కూడా జరగలేదని అన్నారు. పంచాయతీ లో అభివృద్ధి కుంటుపడటం తో తామంతా ఆమెను ప్రశ్నిస్తే భర్త దామోదర్ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో జరిగే ఏ పనికి కూడా తీర్మానం ఉండటం లేదన్నారు. కోరం లేకుండానే గ్రామసభ నిర్వహిస్తూ ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఇదే విషయాన్ని గతంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి కి చెందిన దరఖాస్తుపై సంతకం పెట్టడానికి కూడా వార్డ్ మెంబర్ పాపయ్యను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సర్పంచ్పై చర్యలు తీసుకొని పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వార్డు సభ్యులు జానకిరామ్, మాధవి, తేజస్విని, బాపు, పాపయ్య, గ్రామస్తులు శ్రీనివాస్, శ్రీకాంత్, తిరుపతి, పోశయ్య, నగేష్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## జ్యోతి బాపూలే విగ్రహం తొలగించకుండా రోడ్డు నిర్మించాలి

### మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోసె శంకర్ ఆర్డి వో దత్తు కు వినతి పత్రం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్29(ప్రజాపాలన): నూతనంగా నిర్మిస్తున్న నాలుగు వరసల రహదారి లో ఆసిఫాబాద్, చంద్రాపూర్, ప్రధాన రహదారిపై ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం తొలగించకుండా రహదారి పనుల నిర్మాణం చేపట్టాలని మాలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోసే శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆసిఫాబాద్ ఆర్డిఓ దత్తును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ మాలి సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎక్స్ రోడ్ వద్ద విగ్రహం నెలకొల్పడం జరిగిందని అన్నారు. అలాంటి విగ్రహం తొలగించడం మాది ల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమే అవుతుందని అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే రోడ్డు భవనాల శాఖ అధికారులకు తెలియజేసినట్లు వివరించారు. వెంటనే అధికారులు స్పందించి విగ్రహం తొలగించకుండా రోడ్డు వేయాలని, లేనట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పూల బోయిన మొండయ్య మాట్లాడుతూ సమాజంలోని కుల వివక్షత తో పాటు విద్యారంగంలో మహిళలకు సమాన ప్రాధాన్యత ఉండడాన్ని భావించిన గొప్ప మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. అటువంటి మహాత్ముని విగ్రహం నాలుగు వరుసల రహదారిలో తీసివేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి(ఆలోచించి)విగ్రహాన్ని తొలగించ కుండా, రోడ్డు నిర్మించేలా చూడాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాలి సంఘం నాయకులుమెంగాజి, నారాయణ, వెంకటరావు పాల్గొన్నారు.

## రైతు కవాతు(ర్యాలీ) ని విజయవంతం చేసిన రైతులకు ధన్యవాదాలు



మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో..ది 28-12-2020 న ఖమ్మం లో జరిగినటువంటి రైతు కవాతు కు పాల్గొన్న రైతులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిశోర్ ధన్యవాదాలు తెలియచేసారు.. తెలంగాణ రాష్ట్ర,%జ్యూ% లీడర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన రైతు కవాతు కార్యక్రమం విజయవంతం గా జరిగింది, రైతులు వెలసంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బిల్లుకు నిరసన తెలిపారు. కేంద్రప్రభుత్వం ఇకనైనా మేల్కొని రైతు వ్యతిరేక బిల్లుకు రద్దు చేయాలి అని వారు డిమాండ్ చేసినారు, ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు, దా రా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్, సర్పంచ్, పులి బండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్, కర్నాటి రామారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండు పట్టణ బేసిక్ సెల్ అధ్యక్షులు, ఎస్కే జాంగిర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చింత మాల శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు, చిలువేరు బుచ్చి రామయ్య మండల నాయకులు, అంబర్ పేట రామారావు , పుట్టా పుల్లారావ్వు,. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపినారు,

## గద్దల మోజేశ్ తృతీయ వర్ధంతి



మధిర డిసెంబర్ 29, ప్రజాపాలన :మధిరఈరోజుకాంగ్రెస్స్ వంపి నాళా నాయకురాలు పూర్ణకంటి విజయ రాణి గారితండ్రి గద్దల మోజేశ్ గారి తృతీయ వర్ధంతి కార్యక్రమానికి హాజరు అయి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్స్ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ఈ కార్యక్రమంలో మండల యెస్ సి సెల్ మండల అధ్యక్షుడు ధారా బలరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ టౌన్ బీసీ సెల్ల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య మాజీ సర్పంచ్ కర్ణాటి రామారావు సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు చింతమాల శ్రీనివాసరావు కొమ్మనబోయిన రామారావు జింకల కోటేశ్వరరావు కోట డేవిడ్ పుట్ట పుల్లారావు తదితరులు

## రాజ్యాధికారమే లక్ష్యంగా ఆర్ఎస్ఎఫ్ కమిటీలు...



జగిత్యాల, డిసెంబర్ 29 (ప్రజాపాలన):జగిత్యాల జిల్లా (ఆర్ఎస్ఎఫ్) అధ్యక్ష కార్యదర్శులుగా బెక్కెం జనార్దన్ చుంచు మల్లేశం టిఏవైఎస్ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులుగా మద్దెల నారాయణ నియామకం అయ్యారు. ఉపాధ్యక్షులుగా లింగంపల్లి భూమయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముకినిపల్లి తిరుపతిలను నియమించినట్లు టిఏవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ ప్రకటించారు.మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎస్పి గెస్ట్ హౌస్ లో టిఏవైఎస్ జిల్లా కన్వీనర్ చిర్ర గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పేట భాస్కర్ పాల్గోని మాట్లాడుతూ రాజ్యాధికారమే లక్ష్యంగా ఆర్ఎస్ఎఫ్ సంస్థను ప్రారంభించమని యువతకు శిక్షణ ఇస్తు అంబేద్కర్ ఆశయాలను గ్రామల్లోకి తీసుకవేళ్లుతు రాజ్యాంగాన్ని రక్షుంచుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో టిఏవైఎస్ జిల్లా అధికార ప్రతినిధి దుమాల రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు అంతడ్పుల గంగారాం మారంపల్లి అంజయ్య జిల్లా నాయకులు బొల్లి శేఖర్ బాలే నరేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకుల నైపుణ్యాభివృద్ధికి శిక్షణ

వెల్గటూర్,డిసెంబర్ 29 (ప్రజాపాలన) : వెల్గటూర్, పెగడపల్లి,ధర్మారం మండలంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య అభివృద్ధికి కావాల్సిన శిక్షణ ఇచ్చి ద్యోగంలో చేరే అవకాశం దొరుకుతోంది, వారి కుటుంబ పోషణకు ఏ ఇబ్బంది లేకుండా ఉంటుందని వెల్గటూర్ మండలం రాజారామ్ పల్లి ఎస్.ఆర్ గార్డెన్ లో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ అన్నారు. స్వయంగా ఉపాధి ద్వారా ఉద్యోగం పొందడానికి భరోసా కల్పించడమే ఈ అవగాహన సదస్సులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థల ద్వారా యువతకు ఉచిత ట్రైనింగ్ ఇస్తూ ఉద్యోగ కల్పన కల్పిస్తూ యువత వారి కాళ్లపై వారు నిలబడేలా ఒక అడుగు ముందుకు వేసె ప్రయత్నము అని మంత్రి అన్నారు. మొత్తం 14 సంస్థలు కార్యక్రమంలో పాలుపంచుకున్న అని మంత్రి పేర్కొన్నారు. యువతకు ఒక్క పైసా ఖర్చు లేకుండా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. యువత పట్టుదలతో క్రమశిక్షణతో శిక్షణ పొందిన తరువాత ప్రముఖ సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని జీవితం బంగారు బాట చేసుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, ఎస్సీ కార్పొరేషన్, డాట్ ప్రో కంప్యూటర్ ట్రైనింగ్ సంస్థ, జాతీయ ఆకాడమీ నిర్మాణం సంస్థ, సోలార్ కేంద్ర-రాష్ట్ర సంస్థలు,దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం జాగృతి విద్య సొసైటీ, కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువుల సంస్థ, చిన్న పరిశ్రమల విభాగములు,ప్లాస్టిక్ వస్తువుల తో తయారు చేసే సంస్థలు, సెంటర్ ఫర్ కిల్లింగ్ అండ్ టెక్నికల్ సపోర్ట్,తెలంగాణ షెడ్యూల్ కాస్ట్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు పరిశీలించి అందరికీ ఉచిత శిక్షణ భోజన వసతి కల్పిస్తున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాజేశం, ఎస్సీ కార్పొరేషన్ అధికారి లక్ష్మీనారాయణ,ఎం.వీ.వీ కూనమల్ల లక్ష్మి లింగయ్య, జెడ్.పి.టి.సి బి, సుధారాణి రామస్వామి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏలేటి కృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు గూడ

### ఉద్యోగ కల్పనా ద్వారా కుటుంబ పోషణ
### తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



రామ్ రెడ్డి గోలి రత్నాకర్, తెరాస అధ్యక్ష కార్యదర్శులు చల్లూరీ రామచంద్ర గౌడ్, సింహాచలం జగన్, సర్పంచ్ గెల్లు శేఖర్, ఎం.పీ.టీ.సీలు సర్పంచులు నాయకులు అధికారులు టి.ఎస్.ఆర్.టి.సి డి.వి ఎం. నాగేశ్వరరావు డి.ఎం జగదీశ్వర్, జాగృతి డైరెక్టర్ కిరణ్ కుమార్, డాట్ ప్రో అధికారి సూరి శెట్టి నీ పని కుమార్, రాజేష్, నేషనల్ అకాడమీ వేడి సురేష్, స్పెషల్ ఆఫీసర్, మండల అభివృద్ధి అధికారి సంజీవరావు, మండల అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నారాయణరెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29, ప్రజాపాలన :జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 2020-21 సంవత్సరానికి గాను 3, 5, 8 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 16 2021 నాడు ఉదయం 11 గంటలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందని, విద్యార్థులు తెలుగు / ఆంగ్ల మాధ్యమము ఎంపిక చేసుకోవచ్చని, దరఖాస్తు చేసుకొను విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. ఆసక్తి. అర్హత గల గిరిజన విద్యార్థులు నంబంధిత తహశిల్దార్ చే జారీ చేయబడిన కుల, ఆదాయ, బోనోఫైడ్, నివాస ధృవీకరణ పత్రాలతో పాటు దరఖాస్తు జతచేసి జిల్లా కేంద్రంలోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో తేది : 08-01-2021 లోగా అందజేయాలని, ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


## నూతన 2021 సంవత్సర శుభాకాంక్షలు

మీ క్షేమమే మా లక్ష్యమని
వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హితవు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( ప్రజాపాలన ) : నూతన సంవత్సర వేడుకలు సంబరాలు జరుపుకోవడానికి ప్రభుత్వం అనుమతులు లేవని వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకరోనా కారణంగా ఈ సంవత్సరం ఇంట్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పట్టణంలో గ్రామాలలో ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండకూడదని అన్నారు. ఫామ్ హౌస్ లో రిసార్ట్ లో నూతన సంవత్సరం వేడుకలకు అనుమతులు లేవు అన్నారు.రాత్రి వేళల్లో తాగి రోడ్లపైకి వస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ నగరంలో నలుమూలల గ్రామాలలో కూడా నిర్వహించబడునని పేర్కొన్నారు. పట్టుపడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాలలో బెల్టుషాపులు ఎక్కడ ఉన్నా కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడును.గ్రామాలలో అనంతగిరి సమీపంలో పొలాల గట్ల పైన, ఇలా ఎక్కడ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకోబడును.ఇంట్లోనే ఉండి నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని హితవు పలికారు. ఎక్కడ ఎవరికైనా ఆపదలో ఉంటే వెంటనే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. మీ క్షేమమే మా లక్ష్యం అన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యం

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29, ప్రజాపాలన :ప్రజల ఆర్థిక, సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రజలకు చేరినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతపల్లి మున్సిపల్ పరిధిలో గల భీమా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యతో కలిసి జిల్లా అధికారులతో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, వ్యవసాయశాఖ ద్వారా జిల్లాలో రైతుల సౌకర్యార్థం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడంతో పాటు సాగుపై తగు సూచనలు చేయడం జరుగుతుందని, యాసంగి, ఖరీఫ్ సీజన్లలో జిల్లాలో 132 మంది రైతులు లబ్ది పొందారని, సేంద్రియ పద్ధతిలో సాగు చేయడంపై రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కొవిడ్-19 (కరోనా) వైరస్ సమయంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు మార్కెటింగ్ శాఖ ద్వారా రైతుల వద్ద నుండి దాదాపు 2 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పి.ఎం.కె.వై.సి.లో భాగంగా ఆయిల్పామ్ కొరకు 400 ఎకరాలకు గాను దాదాపు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ ద్వారా రాష్ట్రీయ మాధ్యమ, సర్వశిక్షా అభియాస్, సమగ్ర శిక్షణ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సరైన విద్య అందించడంతో పాటు బెల్లంపల్లిలో సైన్స్లాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పాఠశాలల్లో త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లతో పాటు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని బడిబాట కార్యక్రమం ద్వారా చదువు మధ్యలో మానివేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలకు రప్పించడం జరిగిందని, ఆదర్శ పాఠశాలల ఏర్పాటు కొరకు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు అందించే బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా ప్రధానమంత్రి రోజ్ గార్ యోజన పథకం క్రింద జిల్లాకు 5 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, వీటి ద్వారా జిల్లాలోని 29 గ్రామపంచాయతీలలో ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేయడం జరిగిందని, 26 గ్రామపంచాయతీలలో అంగన్ వాడీ భవనాల కొరకు టెండర్లు పిలువడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని, పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా సి.సి. రోడ్ల ఏర్పాటు పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ లో భాగంగా 15వ ఆర్థిక ప్రణాళిక




ద్వారా 6 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ఇందులో 49 లక్షల రూపాయలను ఈ-గ్రామ స్వరాజ్యం పూర్తి చేయడం జరుగుతుందని, జిల్లాలోని 311 గ్రామపంచాయతీల కొరకు వాహనాలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మండల అభివృద్ధి పథకాల అమలులో కార్యచరణ ప్రణాళిక కోసం ఏర్పాటు చేసే మండల సమావేశానికి సంబంధిత ప్రతి అధికారి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు మండల, గ్రామ స్థాయిలో పర్యటించి ప్రతి పథకంపై ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పంపించిన ప్రతిపాదనలు, మంజూరైన వాటి వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రైల్వే, పోస్టల్ శాఖ అధికారులు, సింగరేణి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు మున్సిపల్ చైర్మన్లు, ఎం.పి.పి.లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుప్రధానమైనది

### ఎన్నికల ఓటర్ల జాబితా పరిశీలకులు, సాంఘిక సంక్షేమ శాఖ కమీషనర్ యోగితా రాణి ఐ.ఎ.ఎస్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29,ప్రజాపాలన :భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, సరైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఓటరు ప్రధాన పాత్ర పోషిస్తాడని, తన ఓటు హక్కును పారదర్శకంగా నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే పురోగతి సాధ్యమవుతుందని ఎన్నికల ఓటర్ల జాబితా పరిశీలకులు సాంఘిక సంక్షేమ శాఖ కమీషనర్ యోగితా రాణా ఐ.ఎ.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళి కేరితో కలిసి జిల్లా అధికారులు, రాజస్వ మండల అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఎస్.ఎస్.ఆర్. 2020-2021 పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక, సంక్షేమాభివృద్ధిపై ఓటరు తన ఓటుతో ప్రభావితం చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటర్ల నమోదుపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండి అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు నమోదు



చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో అధికారులు ప్రజల భాగస్వామ్యంతో బాధ్యతగా ఓటరు జాబితాలో నమోదు, తొలగింపులు, సవరణల కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, ఓటరు పరిశీలనా కార్యక్రమలలో భాగంగా జిల్లా పరిధిలోని 002-చెన్నూర్ (ఎన్.సి.), 003-బెల్లంపల్లి (ఎన్.సి.) 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గములలో ఓటరు జాబితా సవరణ కోసం విడుదల చేసిన కార్యచరణను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ వివరాలు ఓటరు జాబితాలో పరిశీలించుకొని సవరించుకోవాలని తెలిపారు జాబితాలో వివరాల సవరణ, తొలగింపులు, నూతన ఓటు నమోదు కార్యక్రమాలపై క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఇచ్చిన వివరాలను పూర్తి స్థాయిలో సమీక్షించాలని, మృతి చెందిన, రెండు ఓట్లు కలిగి ఉన్న, చిరునామా మార్చబడిన వారి వివరాలను సుమోటో గా తీసుకొని తొలగించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ అనుమతితో సప్లిమెంట్స్ తయారు చేసిన అనంతరం జనవరి 15 తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలను బూత్ స్థాయి అధికారుల వద్ద, సంబంధిత వెబ్ సైట్లో, మొబైల్ యాప్, 1950 హెల్ప్ లైన్ ద్వారా నమోదు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎస్.ఎస్.ఆర్.-2021 పై సమీక్ష జరిపి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రమేష్, శ్యామలాదేవి, ఆయా నియోజకవర్గాలలోని మండలాల తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళిక ప్రకారం పట్టణ ఆధునీకికరణ పనులు పూర్తి చేయాలి:కలెక్టర్ జి. రవి

జగిత్యాల, డిసెంబర్ 29(ప్రజాపాలన): జగిత్యాల మున్సిపాలిటి పరిధిలో ప్రణాళిక బద్ధంగా పట్టణ ఆధునికీకరణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రవి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ పరిదిలో చేపట్టిన చెపట్టబోయో వివిధ అభివృద్ధి పనుల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ పరిదిలో నిర్వహిస్తున్న 184 మున్సిపల్ అద్దే భవనాల బకాయిల వసూలు పూర్తి చేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేల చర్యలు చేపట్టాలని రెవెన్యూ రికవరి ఆక్ట్ ప్రకారం అద్దే వసూలు చేయాలని మరియు ఒప్పందం ముగిసిన వారిని వెంటనే భవనాలను ఖాళి చేయించాలని తెలిపారు. అద్దేకు తీసుకున్నవారు మాత్రమే భవనంలో ఉండేల కచ్చితమైన చర్యలు చేపట్టాలని భవనాలను అద్దేకు తీసుకున్నవారు కాకుండ ఇతరులు ఉన్నట్లయితే వారికి వెంటనే నోటీసులు ఇచ్చి ఖాళి చేయించాలని ఆదేశించారు. వీది ధీపాల నిర్వహణ కొరకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ ఇప్పటి వరకు ఎన్ని వీధీ దీపాలను



పెట్టారు. పట్టణ సుందరీకరణలో బాగంగ అన్ని టాయిలెట్ల దగ్గర పరిశుభ్రత చర్యలు చెపట్టాలని అధికారులు ప్రతిరోజు పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పారిశద్యం చెత్త సేకరణ పనులకు ఎక్కువ ప్రాదాన్యత ఇచ్చి క్లీన్ సిటిగా మార్చాలని అన్నారు. పట్టణంలోని శ్మశాన వాటికలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని కొత్తవాటి నిర్మాణ పనులపై తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణం 1956లో మున్సిపాలిటిగా ఎర్పడిందని 1964లో మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవడం 100 ఫీట్ల రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రణాళికను కూడ తయారు చేసుకోడం జరిగిందని అన్నారు. చెరువులవద్ద చేపడుతున్న నిర్మాణాలు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండ మాస్టర్ ప్లాన్ తయారీకి తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం చెరవుకు 11ఫీట్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండ చర్యలు తీసుకోవాలని చింతకుంట చెరువు కండ్లపెల్లి చెరువు మెతే చెరువు సమీపంలో కట్టడాలు జరుగకుండ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సారంగాపూర్ మండల సమీపంలో అర్బన్ ఫారెస్ట్ స్కీం ద్వారా అంతర్గాం రోళ్లవాగు ఆదునీకరణ పనులను చేపట్టి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి మారుతి ప్రసాద్ ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మూత్రాశయ కేన్సర్‌తో పెద్ద ముప్పేమి లేదు

నిత్యకృత్యాలైన మలమూత్ర విసర్జనల విషయాల్లో చాలా మంది నిర్లక్ష్యంగా ఉండిపోతారు. ప్రత్యేకించి మూత్ర విసర్జన వేళ నొప్పి, మంటగా ఉండడమే కాదు, మూత్రం నలుపు రంగులో ఉన్నా తీవ్రంగా పరిగణించరు. ఈ లక్షణాలు కొందరిలో మూత్రాశయ కేన్సర్ సంబంధితం అయినా కావచ్చు. ఎవరైనా ఈ లక్షణాలను ముందే పసిగట్టి, వైద్య చికిత్సలకు వెళితే, ఆధునిక వైద్య విధానాలు వారికి సంపూర్ణ జీవితాన్ని ప్రసాదిస్తాయని అంటున్నారు ప్రముఖ కేన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సి హెచ్ మోహనవంశీ...

కారణం ఏదైనా కేన్సర్ బా?ధితుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. నిశితంగా పరిశీలిస్తే, మూత్రాశయ కేన్సర్ స్త్రీలలో కన్నా, పురుషుల్లోనే నాలుగు రె ట్లు అధికంగా కనిపిస్తుంది. యుక్తవయస్కుల్లో ఈ కేన్సర్ అసలే రాదని కాదు గానీ, 60 ఏళ్లు దాటిన పెద్ద వారిలోనే ఈ కేన్సర్ ఎక్కువ సంఖ్యలో కనిపిస్తుంది. వయసు పైబడటం ఒక కారణమైతే, మూత్రాశయ కేన్సర్ రావడానికి పొగతాగడం ఒక ప్రధాన కారణంగా ఉంటోంది. అలాగే, హెయిర్ డ్రెస్సర్స్‌లోనూ పరిశ్రమల్లో పనిచేసే వారిలోనూ, ఈ కేన్సర్ ప్రభావం ఎక్కువే. ముఖ్యంగా, డై ఇండస్ట్రీల్లో, రబ్బర్, టెక్స్‌టైల్, పెయింటింగ్, ప్రింటింగ్, బ్యాటరీ, హెయిర్ కలరింగ్, లెదర్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీల్లో పనిచేసేవారు ఎక్కువగా ఈ కేన్సర్ బారిన పడుతుంటారు. ఈ పరిశ్రమల్లో ఉండే ఆర్గనిక్ కెమికల్స్ (ఆరోమెటిక్ ఎమైన్స్) శ్వాసద్వారా లోనికి వెళ్లడం ఒక బలమైన కారణం. అలాగే స్థూలకాయుల్లో, ఎక్కువగా ఫ్రై-ఫుడ్స్, జంతు సంబంధిత కొవ్వు పదార్థాలు ఎక్కువగా తినే వారిలోనూ ఈ కేన్సర్ ఎక్కువగానే కనిపిస్తుంది. వీటితో పాటు మూత్రాశయం తీవ్రంగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడిన వారిలో ముఖ్యంగా, సిస్టసోమియాసిస్ అనే పేరసైటిక్ ఇన్‌ఫెక్షన్లు ఈ సమస్యకు పెద్ద కారణమవుతాయి. చాలాకాలంగా మూత్రాశయం రాళ్లతో, మూత్రనాళ సమస్యలతో బాధపడుతున్న వారు కూడా ఈ కేన్సర్ బారిన పడుతుంటారు. బాల్యంలో కొంత మంది పిల్లల్లో పుట్టుకతో వచ్చిన మూత్రనాళ సమస్యలు ఉంటాయి. అంటే మూత్రనాళం మరే నాళంతోనో ముడివడి ఉండడం ద్వారా తలెత్తే ఇన్‌ఫెక్షన్లు కూడా ఈ కేన్సర్‌కు కారణం కావచ్చు.

ఎలా తెలుస్తుంది?

మూత్రంలో రక్తం రావడ ం ఈ కేన్సర్‌లో కనిపించే ప్రథమ లక్షణం. మూత్రం ఏ కాస్త నలుపు ర ంగులో వచ్చినా అది రక్తమేమో తెలుసుకోవడానికి రక్తపరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. వయసు పైబడిన వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అలాగే మూత్ర విసర్జన సమయంలో నొప్పిగానీ, మంటగానీ ఉండడం, ప్రత్యేకించి పురుషుల్లో తరుచూ మూత్రనాళంలో ఇన్‌ఫెక్షన్లు రావడం, ఎక్కువ సార్లు మూత్రానికి వెళ్లాలనిపించడం, ఎక్కువ మొత్తంలో మూత్రం ఉన్నట్లు అనిపించి, కొంచెమే రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనికి మూత్రాశయంలో ఉన్న కణితి, ఒక రకమైన కంపరం కలిగించడమే కారణం.

రెండు రకాలు

మూత్రాశయ కేన్సర్లు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. వాటిలో ఫాలిపాయిడల్ గ్రోత్ కణుతులు అంటే ఉబ్బెత్తుగా వచ్చేవి ఒకరకం. పరిచినట్లు వచ్చే ఫ్లాట్ గ్రోత్ కణుతులు రెండవ రకం. నిజానికి ఉబ్బెత్తుగా ఉండే కణుతుల కన్నా, ఈ పరిచినట్లు ఉండే కణుతులే ఎక్కువ ప్రమాదకరమైనవి. ఎందువల్ల అంటే మూత్రాశయపు గోడల్లోకి ఉబ్బెత్తు గోడల కన్నా వేగంగా ఇది ఇది పాకుతుంది. మూత్రాశయ కేన్సర్లు మౌలికంగా మూడు రకాలు. వీటిలో ట్రాన్సిషనల్ సెల్ కార్సినోమా ఒకటి, ఈ కేన్సర్ మూత్రాశయపు లోపలి పొరలో వస్తుంది. ఇది అత్యధికుల్లో కనిపించే సమస్య. ఇక రెండవది స్క్వామస్ కార్సినోమా. ఈ కేన్సర్ కణాలు పలుచగా పరుచుకున్నట్లు ఏర్పడతాయి. మూత్రాశయంలో వాపు, కంపరం ఉంటాయి. ఇవి మూత్రాశయంలో రాళ్లు ఉండడం వల్ల గానీ, సిస్టసోమియాసిస్ ఇన్‌ఫెక్షన్ల వల్లగానీ వచ్చే కేన్సర్లు. మూడవది ఎడినో కార్సినోమాలోనూ దాదాపు ఈ లక్షణాలే ఉంటాయి.

వ్యాధి నిర్ధారణా పరీక్షలు

మూత్రాశయ క్యాన్సర్ నిర్ధారణలో మూత్రపరీక్ష చాలా ముఖ్యమైనది. ఇందులో భాగంగా, రెక్టమ్ పరీక్ష. యూరిన్ అనాలసిస్, యూరిన్ సైటాలజీ ఉంటాయి. మూత్రపరీక్ష ద్వారా మూత్రంలో కేన్సర్ కణాలు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకోవచ్చు. ఆ తరువాత అల్ట్రాసౌండ్ పరీక్ష, కేన్సర్ పెరిగే తీవ్రత ఆధారంగా, సిటి-స్కాన్, ఇంట్రావీనస్ పైలో గ్రామ్. పెట్ సిటి-స్కాన్‌కూడా చేస్తాం. కచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం సిస్టోస్కోపీ పరీక్ష కూడా అవసరమవుతుంది. అంగంలోంచి ఒక ట్యూబ్‌ను మూత్రాశయంలోకి పంపి, ఆ కణితి ఏ రకమో, అది ఎక్కడ ఉందో, కణితి ఒక్కటేనా? ఎక్కువ సంఖ్యలో వచ్చాయా? తెలుసుకోవడం ఈ పరీక్షలో చేస్తాం. సాధారణంగా మూత్రాశయ కణుతులు ఎక్కువ సంఖ్యలోనే ఉంటాయి. ఒకవేళ క్యాన్సర్ పలుచోట్లకు విస్తరించి ఉంటే బయాప్సి చేస్తున్నప్పుడే మొత్తం ట్యూమర్‌నంతా తీసేస్తాం. అయితే మరికొన్ని చోట్ల అంటే లోపలి పొర (మ్యూకోజా) లో కూడా బయాప్సి చేయడానికి ముక్కపరీక్షలో భాగంగా సిస్టోస్కోపితో పాటు బయాప్సి, లేదా సిస్టోస్కోపి తో పాటు టియుఆర్‌బిటి పరీక్ష చేస్తాం. వ్యాధి తీవ్రత ఆధారంగా కణితి మొత్తాన్ని తీసివేస్తాం. సిటీ స్కాన్‌తో పాటు ఇటీవల అందుబాటులోకి వచ్చిన పెట్-సిటి స్కాన్ ద్వారా కణి తి వ్యాప్తిని స్పష్టంగా గుర్తించడం ఇప్పుడు సాధ్యమవుతోంది. నిజానికి మూత్రాశయ కేన్సర్‌లో అది ఎలా విస్తరిస్తుందన్నదే అతి ముఖ్యమైన విషయం. ఎక్కువగా ఈ కేన్సర్ కండరాల్లోకి వెళుతుంది. లింఫ్ గ్రం?ధుల ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు పాకుతుంది. అలాగే కటిభాగంలోని లింఫ్‌నోడ్స్‌లోకి కూడా పాకవచ్చు. అలాగే కొన్ని హైగ్రేడ్ కేన్సర్లు కూడా శరీరంలోని ఇతర భాగాలకు చాలా వేగంగా పాకుతాయి. ఈ పరిణామాలన్నిటినీ సీటీ-స్కాన్, పెట్-సీటీ స్కాన్ల ద్వారా తెలుసుకునే వీలుంది. ఒకవేళ కణితి చిన్నదే అయితే దాన్ని వెంటనే తొలగించివేస్తాం. కాకపోతే కణితి చిన్నదే అయినా, అది ఎంత లోతుకు వెళ్లిందో చూసుకోవడం చాలా ముఖ్యమవుతుంది. వాస్తవానికి మొత్తం చికిత్స అంతా కణితి పాకిన లోతు మీదే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. కణితి, మూత్రాశయపు గోడల్లోకి ఏ మేరకు వెళ్లిందో చాలా ముఖ్యమవుతుంది. ఒకవేళ మూత్రాశయపు గోడలు దాటి కండరాల్లోకి కూడా వెళితే, దాన్ని మజిల్ ఇన్‌వేజివ్ బ్లాడర్ కేన్సర్ అంటారు. ఒకవేళ కణితి అలా కండరాల్లోకి వెళ్లకపోతే, దాన్ని సూపర్‌ఫిషియల్ బ్లాడర్ కేన్సర్ అంటారు. ఈ రెండు కేన్సర్లకు వైద్య చికిత్సలు వేరు వేరుగా ఉంటాయి.

కేన్సర్ దశలు

మూత్రాశయ క్యాన్సర్ వ్యాప్తి వివిధ దశల్లో కనిపిస్తుంది. వాటిలో, కణితి మూత్రాశయపు పొర (మ్యూకోజా)పైనే అంటే సూపర్‌ఫిషియల్‌గానే ఉండడం, సబ్‌మ్యూకోజా కణజాలంలోకి పాకడం, మూత్రాశయపు గోడను ఆనుకుని ఉండే కండరాల్లోకి వెళ్లడం ఇవి కొన్ని దశలు. వీటితో పాటు, మూత్రాశయపు గోడను దాటి, ఆ పరిసరాల్లోకి పాక డం, కణితి పక్కనున్న ఇతర అవయవాల్లోకి పాకడం, ఇవీ మరికొన్ని దశలు. ఈ స్థితిలో లింఫ్‌నోడ్స్‌లోకి కూడా కేన్సర్ పాకిందేమో కూడా ఒకసారి పరీక్షించుకోవాలి.

ట్రీట్‌మెంట్

చికిత్సకు ముందు కేన్సర్ మూత్రాశయానికే పరిమితమై ఉందా? ఇంకా కండరాలకు పాకకుండానే ఉందా అన్న విషయాన్ని ముందు తెలుసుకుంటాం. అలా పరిమతమై ఉంటే, సిస్టోస్కోపీ చేసినప్పుడే ఆ కణితిని పూర్తిగా తీసివేస్తాం. కండరాల్లోకి ఏమాత్రం పాకలేదని ఒక నిర్ధారణకు వస్తే, సింపుల్ ఇంట్రా- వెసైకల్ ట్రీట్‌మెంట్ ఇస్తే సరిపోతుంది. ఇకపోతే, మూత్రాశయంలోకి ఇంజెక్షన్ ద్వారా కొన్ని రసాయనాలను లోనికి పంపించి, కొంచెం సేపు అలాగే ఉంచితే, ఆ రసాయనాలు మూత్రాశయం మీద పనిచేసి, పైపైన ఉండే సూపర్‌ఫిషియల్ మూత్రాశయ క్యాన్సర్ పూర్తిగా తొలగిపోయే అవకాశం ఉంది. ఈ రసాయనాలుగా కీమోథెరపీ మందులనూ ఇవ్వవచ్చు. . లేదా ఇమ్యూనో థెరపీ అంటే (బిసిజి) బయాలాజికల్ థెరపీ ఇవ్వవచ్చు. ఈ థెరపీ శరీరంలోని వ్యాధినిరోధక శ క్తిని ఉత్తేజితం చేసే లక్ష్యంగా పనిచేస్తుంది. బిసిజి టీకా మందును మూత్రాశయం లోనికి పంపినప్పుడు అందులోని మైకోబ్యాక్టీరియం, క్యాన్సర్‌తో పోరాడే కొన్ని పదార్థాలను ఉత్పత్తి చేసేలా మూత్రాశయంలో వ్యాధినిరో?ధక వ్యవస్థను ప్రేరేపిస్తుంది. ఈ ఇంజెక్షన్ టీకా మందును వారానికి ఒకసారి చొప్పున ఆరు వారాలదాకా ఇవ్వవలసి ఉంటుంది. ఆ తరువాత ఆ ప్రభావం ఎలా ఉందో తెలుసుకునే పరీక్షలు చేస్తాం అవసరమైతే ఈ చికిత్సను మరోసారి కూడా చేస్తాం. ఈ బిసిజితో పాటు ఇంటర్ ఫెరాన్స్ కూడా ఇస్తాం. ఇది కూడా మూత్రాశయంలోని వ్యాధినిరోధక వ్యవస్థను ప్రేరేపించేదే. ఒక్కోసారి బిసిజితో పాటు ఇంటర్ ఫెరాన్స్ ఈ రెంటినీ కలిపి కూడా ఇచ్చే అవకాశం ఉంది. ఇవన్నీ కేన్సర్ పైపైనే అంటే సూపర్‌ఫిషియల్ మూత్రాశయ కేన్సర్‌కు ఇచ్చే చికిత్సలే. అయితే, చికిత్స తరువాత కొంత కాలం దాకా డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలి.

సమస్యను అనుసరించి...

కొంత మందిలో వైద్య చికిత్సల తరువాత కూడా మళ్లీ మూత్రాశయ కేన్సర్‌లు వచ్చే వీలుంది. అలా రెండవసారి వచ్చినప్పుడు టియుఆర్‌బిటి పరీక్ష చేసి, అప్పటికీ కండరాలకు పాకకపోతే, అవే వైద్య చికిత్సల్ని తిరిగి కొనసాగించాలి. ఒకవేళ మళ్లీ ఆ తరువాతెప్పుడో కణితి కండరాల్లోకి తప్ప మరెక్కడికి పాకకపోతే, మూత్రాశయాన్ని మొత్తంగా తీసివేసే, రాడికల్ సిస్టెక్టమీ అవసరమవుతుంది. అయితే అలా మొత్తంగా తొలగించినప్పుడు సహజంగానే, మూత్ర విసర్జన సమస్య తలెత్తుతుంది. ఈ సమస్య నివ



ృత్తికి, చిన్నపేగులోని ఒక భాగాన్ని వేరుచేసి ముందు దాన్ని ఒక సంచిగా (కాండ్యూట్) మారుస్తాం. ఆ తరువాత, కిడ్నీలోంచి వచ్చే యూరిటస్‌ను ఆ సంచిలోకి జారవిడిచి, దాన్ని పొట్ట వెలుపల పెడితే, మూత్రం బయటికే వచ్చేస్తుంది. ఇలా చేయడాన్ని యూరినరీ డైవర్షన్ అంటారు. కాకపోతే ఈ స్థితిలో రోగికి మూత్రం మీద అదుపు ఉండదు. ఈ సమస్య లేకుండా చేసే కొత్త విధానం ప్రకారం, సంచిని తయారు చేసి లోపలే మూత్రాశయం పక్కనే పెట్టవచ్చు. ఈ స్థితిలో మూత్రం అంగం నుంచే వస్తుంది. ఇలా చేయడాన్ని కాంటినెంట్ యూరినరీ డైవర్షన్ అంటాం. కాకపోతే, ఆ సంచిని బయట పెట్టడమా, లోపలే ఉంచడమా ? కేన్సర్ దశను బట్టి ఉంటుంది. కణితి ఒకవేళ లింఫ్‌నోడ్స్‌కు పాకి ఉంటే సర్జరీ తరువాత ముందు కీమోథెరపీ, అవసరమైతే రేడియో థెరపీ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, అందరికీ మూత్రాశయాన్ని మొత్తంగా తీసివేసే ర్యాడికల్ సిస్టెక్టమీ చేయడం సాధ్యం కాకవపోవచ్చు. దానికి బాగా వృద్ధులు కావడం, లేదా శరీరం బాగా బలహీనపడటం కారణం కావచ్చు. ఈ స్థితిలో కీమోరేడియేషన్‌లతోనే సమస్యను నియంత్రించే ప్రయత్నాలు చెయ్యవచ్చు. కాకపోతే సర్జరీతో వచ్చినంతటి ఫలితాలు దీనివల్ల రావు. మూత్రాశయ కేన్సర్‌ను బాగా ఆలస్యంగా గుర్తించవచ్చు ఒకవేళ అప్పటికే కేన్సర్ ఇతర భాగాలకు కూడా వ్యాపించి ఉంటే, అప్పుడిక కీ మోథెరపీ ఒక్కటే ఇవ్వవలసి ఉంటుంది.

## తొలిదశలో గుర్తిస్తే లంగ్ కేన్సర్ పై విజయం సులువే

పొగాకు కేన్సర్ కారకం. చాలా మంది ఇది తెలిసి కూడా పొగతాగకుండా ఉండలేరు. దాని ఫలితమే లంగ్‌కేన్సర్. ఈ మధ్యకాలంలో లంగ్‌కేన్సర్ కేసులు అనూహ్యంగా పెరుగుతున్నాయి. కొందరు వ్యాధి లక్షణాలు కనిపించినా చికిత్స తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే లంగ్ కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయమయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని అంటున్నారు మెడికల్ ఆంకాలజిస్ట్ డా. నిఖిల్ ఘద్యాల్ పాటిల్.



గత కొన్నేళ్లుగా మన దేశంలో లంగ్ కేన్సర్ బారినపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రాణాలు హరించే ఈ కేన్సర్‌పై చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల చికిత్స తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఊపిరితిత్తుల్లోని కణజాలంలో కణాలు అసంఖ్యాకంగా, నియంత్రణ లేకుండా పెరిగిపోవడాన్ని లంగ్ కేన్సర్ అంటారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోకపోతే ఊపిరితిత్తుల బయట కూడా విస్తరిస్తుంది. శరీరంలో ఇతర అవయవాలకు పాకుతుంది.

కారణాలు

80 నుంచి 90 శాతం మందిలో లంగ్ కేన్సర్‌కు కారణం స్మోకింగ్. పొగతాగే అలవాటులేని వారిలో 10 నుంచి 15 శాతం మందిలో కూడా లంగ్ కేన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనికి కాలుష్యం, అస్‌బెస్టాస్ ప్రభావం వంటి ఇతర అంశాలు కారణమవుతుంటాయి.

లక్షణాలు

లంగ్ కేన్సర్ బారినపడిన వారిలో కనిపించే సాధారణ లక్షణం దగ్గు. ఒక్కోసారి దగ్గుతో పాటు రక్తం పడుతుంది. బరువు తగ్గిపోతారు. శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది పడతారు. ఛాతీనొప్పి ఉంటుంది. ఎముకలలో నొప్పి ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది. ఈ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను కలిసి తగిన పరీక్షలు చేయించుకోవాలి.

నిర్ధారణ

ఛాతీ ఎక్స్‌రే, సీటీస్కాన్ వంటి పరీక్షలు వ్యాధిని గుర్తించడంలో ఉపయోగపడతాయి. బయాప్సీ పరీక్ష వ్యాధి నిర్ధారణకు ఉపయోగపడుతుంది.

చికిత్స

ముందుగా వ్యాధి ఏ దశలో ఉందో నిర్ధారణ చేసుకోవాలి. రోగి కండీషన్‌ను తెలుసుకోవాలి. ఇతర అవయవాలకు ఏమైనా విస్తరించిందా గుర్తించాలి. లంగ్ కేన్సర్‌కు సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. నాన్ స్మాల్ సెల్ లంగ్ కేన్సర్‌కు వివిధ రకాల చికిత్సలు ఉన్నాయి. వ్యాధి ఏ స్టేజ్‌లో ఉన్నది అనే అంశంపై చికిత్స ఆధారపడి ఉంటుంది. నాన్ స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఉన్న వారికి సర్జరీ బాగా ఉపయుక్తంగా ఉంటుంది. వీరిలో వ్యాధి లింఫ్‌నోడ్స్‌లోకి విస్తరించి ఉండదు. సర్జరీలో భాగంగా ఊపిరితిత్తులో ఒక లోబ్‌ను తొలగించడం లేదా ఊపిరితిత్తిలో చిన్న భాగం తొలగించడం జరుగుతుంది. ఒక్కోసారి ఊపిరితిత్తి మొత్తాన్ని తీసివేయాల్సి వస్తుంది. ఇది రోగి ఆరోగ్యపరిస్థితిని పరిశీలించి నిర్ణయించడం జరుగుతుంది. లంగ్ కేన్సర్ బారినపడిన కొందరికి కీమోథెరపీ అవసరం అవుతుంది. ఈ చికిత్సలో కేన్సర్ కణాలను చంపే మందులను ఇవ్వడం జరుగుతుంది. అలాగే కొత్త కేన్సర్ కణాలు పెరగకుండా నిరోధించడం జరుగుతుంది. స్టేజ్ 4లో అంటే కేన్సర్ లంగ్ బయట విస్తరించినపుడు కీమోథెరపీ చికిత్సను ఉపయోగించాల్సి ఉంటుంది. సర్జరీ తరువాత ఇంకా ఏమైనా కేన్సర్ కణాలు మిగిలి ఉంటే ఈ చికిత్సతో చనిపోతాయి. కీమోథెరపీ ఇస్తున్నప్పుడు, ఇచ్చిన తరువాత కాంప్లికేషన్స్ రాకుండా, లక్షణాలను తగ్గించేందుకు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. సర్జరీ చేయుడం సాధ్యంకానప్పుడు కీమోథెరపీతో పాటు రేడియోథెరపీ ఇవ్వాల్సి ఉంటుంది. కేన్సర్ వల్ల కలుగుతున్న లక్షణాలను తగ్గించడానికి రేడియేషన్ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. వాపు ఉన్నా, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్నా, వ్యాధి ఎముకల్లోకి విస్తరించి నొప్పిని కలగజేస్తున్నా రేడియేషన్ వల్ల ఫలితం ఉంటుంది. ఏమైనా వ్యాధి తగ్గదని ఇంట్లో కూర్చోకుండా వైద్యులను కలిసి అవసరమైన చికిత్సలు తీసుకోవడం ద్వారా లంగ్‌కేన్సర్‌పై విజయం సాధించవచ్చు.

నివారణ

లంగ్ కేన్సర్‌కు ప్రధాన కారణం స్మోకింగ్. కాబట్టి స్మోకింగ్ అలవాటు ఉంటే కనుక వెంటనే మానేయాలి. పాసివ్ స్మోకింగ్ కూడా ప్రమాదకరమే. కాబట్టి సిగరెట్లు తాగుతున్న వారికి దూరంగా ఉండటం మేలు.

## మచ్చే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు

శరీరం మీద మచ్చను తేలిగ్గా తీసుకోవద్దు. అందంలోనూ కుడిచేతి మీద ఎక్కువ మచ్చలుంటే అసలే నిర్లక్ష్యం చేయొద్దు. అది చర్మ కేన్సర్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని



శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కుడిచేతి మీద పదకొండు పైగా మచ్చలు ఉంటే అది మెలనోమా అయిండే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. శరీరంపై ఈ మచ్చలు ఎక్కువయ్యే కొద్దీ మెలనోమా (స్కిన్ కేన్సర్) వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తేల్చారు. పేషంటు రిస్కులో ఉందన్న విషయం వైద్యులు వెంటనే గుర్తించే అవకాశం దీనివల్ల ఉంది. అంతేకాదు సమయానికి వైద్యులు చర్మ కేన్సర్ గురించి కూడా హెచ్చరించగలగుతారు. ఈ స్టడీని లండన్‌లోని కింగ్ కాలేజీ శాస్త్రవేత్తలు చేశారు. కుడి చేతిని గమనించి మెలనోమా వచ్చే అవకాశాలను వైద్యులు చెప్పొచ్చు. ఈ స్టడీలో భాగంగా 3,594 కవలలైన ఆడపిల్లలను గమనించారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఈ స్టడీని కొనసాగించారు. వీరిలో ప్రతి ఒక్కరి శరీరంలోని 17 భాగాల్లో మచ్చలున్నాయో లేదో పరిశీలించారు. ఇదే రీతిలో మెలనోమా ఉన్న 400 మంది స్త్రీ,పురుషులను కూడా గమనించారు. కుడిచేతి మీద పదకొండు కన్నా ఎక్కువ మచ్చలున్న వారి శరీరంపై వందకు పైగా నల్ల మచ్చలుండడాన్ని గమనించారు. దీన్ని బట్టి కుడిచేతి మీద శాస్త్రవేత్తలు పేర్కొన్నట్టు పదకొండు కన్నా ఎక్కువ మచ్చలుంటే మెలనోమా ఉన్నట్టని తేల్చారు. గతంలో చేసిన ఆస్ట్రేలియా స్టడీలో కూడా చేతుల మీద పది వరకూ మచ్చలుంటే అలాంటి వారికి పదకొండు రెట్లు మెలనోమా రిస్కు ఉంటుందని అధ్యయనకారులు పేర్కొన్నారు. ఈ అధ్యయనం వల్ల పేషంటు మెలనోమాతో బాధపడుతున్నాడా లేదా అనే విషయం వైద్యులు వేగంగా తెలుసుకునే వీలుంటుంది. వెంటనే వైద్య చికిత్స ప్రారంభించి పేషంటును రక్షించే అవకాశం కూడా ఉంటుంది. మచ్చలో ఏవైనా మార్పులు వచ్చినా, పెద్దగా అయినట్టు అనిపించినా, చర్మం రంగులో మార్పు వచ్చినా పేషంటు వైద్యునికి తప్పనిసరిగా తెలియజేయాలి. మెలనోమా వచ్చింది రానిదీ తెలుసుకోవడానికి చేతులనొక్కటే పరీక్షించుకోవడం కాదు శరీరంలో ఎక్కడైనా మెలనోవా రావచ్చు. ఆడవాళ్లకైతే కాళ్లపై, మగవాళ్లకు ట్రంక్‌పై సర్వసాధారణంగా ఇది కనిపిస్తుంది. సో....మచ్చే కదా అని తేలిగ్గా తీసేయొద్దు. వెంటనే వైద్యుల్ని సంప్రదించండి.

## చికెన్‌గున్యా వైరస్‌కు చెక్

చికున్‌గున్యా కీళ్ల నొప్పులకు కారణమయ్యే వైరసను పరిశోధకులు గుర్తించారు. డెకాయ్ ఆపరేషన్ మాదిరి దానిపై ఔషధాన్ని ప్రయోగించడం ద్వారా నొప్పుల ప్రభావాన్ని తగ్గించినట్లు వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు తెలిపారు. చికున్‌గున్యాను ఎదుర్కొనే నరాల కణాల్లోని ఈ ప్రొటీన్‌కు 'మాక్సరా8' అని పేరు పెట్టారు పరిశోధకులు.



## ఊపిరి తీస్తున్న ఊపిరితిత్తుల కేన్సర్

చాప కింద నీరులా ఊపిరితిత్తుల కేన్సర్ విస్తరిస్తోంది. పొగతాగే అలవాటు ఉన్న వారిలో మాత్రమే కాదు, పాసివ్ స్మోకర్స్‌లోనూ, కాలుష్యం కారణంగా స్త్రీలలోనూ లంగ్ కేన్సర్ కనిపిస్తోంది. ప్రాథమిక దశలో గుర్తిస్తే అద్భుతమైన చికిత్స అందుబాటులో ఉన్నా, సాధారణ దగ్గుగా భావించి మందులు వాడటం, టీబీగా పొరబడటం వల్ల వ్యాధి ముదిరిన దశలో గుర్తించడం జరుగుతోంది. అయితే దీర్ఘకాలంగా స్మోకింగ్ చేస్తున్నవారు, హై రిస్క్ గ్రూప్‌లో ఉన్న వారు స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ద్వారా కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించే వీలుందని అంటున్నారు మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నిఖిల్ ఘద్యాల్ పాటిల్.



లంగ్ కేన్సర్ వేగంగా విస్తరిస్తోంది. ఈ కేన్సర్‌కు ప్రత్యేకమైన లక్షణాలు లేకపోవడంతో వ్యాధి ముదిరేవరకు గుర్తించలేకపోతున్నారు. టీబీ వ్యాధిలోనూ, కేన్సర్ వ్యాధిలోనూ కనిపించే సాధారణ లక్షణం దగ్గు. చాలా మంది దగ్గు ఉన్నప్పుడు స్థానిక వైద్యులను కలిసి చికిత్స తీసుకుంటారు. అప్పటికీ తగ్గకపోయే సరికి టీబీ అనుకుని టీబీ మందులు వాడతారు. ఆ మందులతో కూడా తగ్గకపోయే సరికి కేన్సర్ వైద్యుల దగ్గరకు వస్తారు. కానీ అప్పటికే వ్యాధి అడ్వాన్స్ స్టేజ్‌కి చేరుకుంటోంది. ఊపిరితిత్తుల్లోని కణజాలంలో కణాలు అసంఖ్యాకంగా, నియంత్రణ లేకుండా పెరిగిపోయి కణుతులుగా ఏర్పడతాయి. దీన్ని లంగ్ కేన్సర్ అంటారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోకపోతే ఊపిరితిత్తుల బయట కూడా ఇది విస్తరిస్తుంది.

ప్రధాన కారణం స్మోకింగ్

80 నుంచి 90 శాతం మందిలో లంగ్ కేన్సర్‌కు కారణం ధూమపానమే. పొగతాగే అలవాటులేని వారిలో 10 నుంచి 15 శాతం మందిలో కూడా లంగ్ కేన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనికి కాలుష్యం, పాసివ్ స్మోకింగ్ వంటి అంశాలు కారణమవుతుంటాయి.

లక్షణాలు ఇలా ఉంటాయి

లంగ్ కేన్సర్ బారినపడిన వారిలో కనిపించే సాధారణ లక్షణం దగ్గు. ఒక్కోసారి దగ్గుతో పాటు రక్తం పడుతుంది. బరువు తగ్గిపోతారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. ఛాతీ నొప్పి ఉంటుంది. ఎముకలలో నొప్పి ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది. ఈ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను కలిసి తగిన పరీక్షలు చేయించుకోవాలి.

నిర్ధారణ ఇలా...

ఛాతీ ఎక్స్‌రే, సీటీస్కాన్ వంటి పరీక్షలు వ్యాధిని గుర్తించడంలో ఉపయోగపడతాయి. నీడిల్ టెస్ట్, బయాప్సీ వ్యాధి నిర్ధారణకు ఉపయోగపడుతుంది.

చికిత్స: లంగ్ కేన్సర్‌కు సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి ఏ దశలో ఉన్నదనే అంశంపై చికిత్స ఆధారపడి ఉంటుంది. కేన్సర్ తొలి దశలో ఉన్నట్లయితే కణితి ఉన్న భాగాన్ని తొలగించి, రేడియేషన్, కీమోథెరపీ చికిత్సలు అందించడం వల్ల వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. లంగ్ కేన్సర్ బారినపడిన కొందరికి కీమోథెరపీ అవసరం అవుతుంది. ఈ చికిత్సలో కేన్సర్ కణాలను చంపే మందులను ఇవ్వడం జరుగుతుంది. అలాగే కొత్త కేన్సర్ కణాలు పెరగకుండా నిరోధించడం జరుగుతుంది. స్టేజ్ 4లో అంటే కేన్సర్ లంగ్ బయట విస్తరించినప్పుడు కీమోథెరపీ చికిత్సను ఉపయోగించాల్సి ఉంటుంది. సర్జరీ తరువాత ఇంకా ఏమైనా కేన్సర్ కణాలు మిగిలి ఉంటే ఈ చికిత్సతో చనిపోతాయి. వ్యాధి బాగా ముదిరి, ఎముకల్లోకి విస్తరించినప్పుడు సర్జరీ చేయడం సాధ్యం కాదు. అటువంటప్పుడు కీమోథెరపీతో పాటు రేడియోథెరపీ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేన్సర్ వల్ల కలుగుతున్న లక్షణాలను తగ్గించడానికి రేడియేషన్ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. వాపు ఉన్నా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్నా, వ్యాధి ఎముకల్లోకి విస్తరించి నొప్పిని కలగజేస్తున్నా రేడియేషన్ వల్ల ఫలితం ఉంటుంది.

టార్గెటెడ్ థెరపీ

వ్యాధి నాలుగవ దశలో ఉన్నప్పటికీ కూడా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్సను టార్గెటెడ్ థెరపీ అంటారు. జీన్స్ టెస్ట్ చేసి, ఆ పరీక్షలో పాజిటివ్ అయితే ఒక టాబ్లెట్‌తోనే కోలుకునే అవకాశాలు ఉంటాయి. వీరికి కీమోథెరపీ అవసరం ఉండదు.

స్క్రీనింగ్ పరీక్ష: లంగ్ కేన్సర్‌ను తొలిదశలో గుర్తించడానికి ఎల్‌డీసీటీ(లో డోస్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ) అనే పరీక్ష ఉపయోగపడుతుంది. హై రిస్క్ గ్రూప్‌లో ఉన్న వారు ఈ పరీక్ష ఒక వరంగా చెప్పుకోవచ్చు. అయితే అందరూ ఈ పరీక్ష చేయించుకొమ్మని సూచించడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇది ఖరీదైన పరీక్ష. దీర్ఘకాలంగా స్మోకింగ్ చేస్తున్న వారు ఈ పరీక్ష చేయించుకోవచ్చు.

నివారణ సాధ్యమే

లంగ్ కేన్సర్‌కు ప్రధాన కారణం స్మోకింగ్. కాబట్టి స్మోకింగ్ అలవాటు ఉంటే కనుక వెంటనే మానేయాలి. పాసివ్ స్మోకింగ్ కూడా ప్రమాదకరమే. కాబట్టి సిగరెట్లు తాగుతున్న వారికి దూరంగా ఉండటం ఉత్తమం. అప్పుడే లంగ్ కేన్సర్ బారినపడకుండా ఉండటం సాధ్యమవుతుంది.

# సలార్‌లో ప్రభాస్ లుక్..

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రాధేశ్యామ్ సినిమా షూటింగ్ తో బిజీగా ఉన్నాడు. ఇదే సమయంలో సలార్ సినిమా కోసం కండలు పెంచే పనిలో కూడా ఉన్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సలార్ సినిమా షూటింగ్‌ను వచ్చే నెల నుండి మొదలు పెట్టబోతున్నారు. అందుకోసం చిత్ర యూనిట్ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు ప్రభాస్ లుక్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం సినిమా కోసం నటీనటుల ఎంపిక జరుగుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ రాధేశ్యామ్ లో కనిపించిన దాని కంటే అయిదు నుండి ఏడు కేజీల బరువు ఎక్కువగా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సలార్ సినిమాలో ప్రభాస్ లుక్ చాలా వైవిధ్యభరితంగా ఉంటుందని అంటున్నారు. ప్రభాస్ గత సినిమా లతో పోల్చితే ఈ సినిమాలో కాస్త లుక్ ను మార్చబోతున్నాడు. సలార్ సినిమాలో ప్రభాస్ మీసాలతో కనిపించబోతున్నాడు. రెగ్యులర్ కంటే కాస్త ఎక్కువ మీసాలతో ప్రభాస్ సలార్ సినిమాలో కనిపిస్తాడని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసి వచ్చే ఏడాది చివర్లోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తానంటూ ప్రశాంత్ నీల్ అంటున్నాడు. కేజీఎఫ్ 2 సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా అవ్వడంతో సలార్ పై దేశ వ్యాప్తంగా అంచనాలు భారీగా ఉన్నాయి




# గోవా బీచ్‌లో చై- సామ్ రచ్చకు రెడీ

న్యూ ఇయర్ వేడుకలకు సెలబ్రిటీలు రెడీ అయిపోతున్నారు. డిసెంబర్ 31 మిడ్ నైట్ ట్రీట్‌కి మెట్రో పాలిటన్ సిటీస్‌లో స్టార్ హొటళ్లు ముస్తాబయ్యే పరిస్థితి ఇదివరకటిలా లేదు. షరతులతో కూడిన అనుమతిని ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధంగా లేవు ఈసారి. ఇక విదేశాల్లో సెలబ్రేషన్స్‌కు పలువురు సెలబ్రిటీలు ఇప్పటికే ఫ్లైట్ ఎక్కేయాలనుకుంటే న్యూ స్ట్రెయిన్ వైరస్ చెక్ పెట్టింది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు గోవా బీచ్ సెలబ్రేషన్ తో సరిపెట్టుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. తాజాగా టాలీవుడ్ ఆదర్శ జంట నాగచైతన్య-సమంత కూడా విదేశాలు వెళ్లకుండా.. ఈసారి కూడా గోవాలోనే చిటౌట్ ప్లాన్ చేసారు. ఇప్పటికే గోవా తీరం చేరుకునేందుకు హైదరాబాద్ విమానాశ్రయానికి వెళ్లారు. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. ఈ జంటతో పాటు స్నేహితుల బ్యాచ్ కూడా ఈసారి సెలబ్రేషన్స్ లో ఛీర్ చేస్తున్నారా లేదా అన్నది చూడాలి. ఇటీవల టాలీవుడ్ ప్రముఖులు



స్నేహితులు కుటుంబ సభ్యుల మధ్య క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. ఇంతలోనే ఇలా దంపతులు ఇద్దరు గోవా ఫ్లైట్ ఎక్కేందుకు వెళుతున్న ఫోటోలు లీకవ్వడంతో అసలు విషయం బయటకు వచ్చింది. డిసెంబర్ 30 .. డిసెంబర్ 31 .. జనవరి 1 తేదీలను గోవాలో సెలబ్రేట్ చేసుకుని అదే వారంలో మళ్లీ హైదరాబాద్ లో ల్యాండయ్యే వీలుందట. వెంకీమామ తో నాగచైతన్య మంచి సక్సెస్ అందుకుని కమ్ముల లవ్ స్టోరీలో నటిస్తున్నాడు. వచ్చే ఏడాది చై పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండనున్నాడు. అలాగే సమంత ఓ బేబి లాంటి లేడీ ఓరియేంటెడ్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నా జాను ఫ్లాపై నిరాశపరిచింది. ప్రస్తుతం ఫ్యామిలీ మ్యాన్ -2 వెబ్ సిరీస్ పైనే హోప్స్. అలానే సామ్ జామ్ ఆహాలో రంజింపజేస్తోంది.

# ఆ మచ్చల్ని కాదు నివేద సహజ అందాన్ని గట్స్ ని చూడాలి

బాహ్య సౌందర్యం.. అంతఃసౌందర్యం.. దేనికి ఎక్కువ ఆకర్షితులవుతారు? అంటే తొలిగా బాహ్య సౌందర్యాన్ని ఇష్టపడతారు. తర్వాత అంతఃసౌందర్యాన్ని మంచి మనసును అంతకుమించి ఇష్టపడేవారే ఎక్కువవుతారు. నిజానికి ఇంతకు ముందు పలువురు అందాల కథానాయికలు తమ సహజ అందాన్ని ఆవిష్కరిస్తూ లోపాల్ని కూడా బహిర్గతం చేసేందుకు ఇష్టపడడంతో ఆ ఫోటోలు అంతర్జాలంలో వాడి వేడి చర్చకు తావిచ్చాయి. అందాల చందమామగా పాపులరైన కాజల్ ముఖారవిందంపై మచ్చలు ఉన్న ఫోటో అప్పట్లో సంచలనమే సృష్టించింది. అయితే తన అంతః సౌందర్యం చూపించేందుకు ప్రతిదీ బహిర్గతం చేస్తానని నేచురల్ అందం చూడమని అభిమానుల్ని కాజల్ కోరింది. ఇప్పుడు అందాల నివేతా థామస్ స్కిన్ స్పాట్స్ (మచ్చలు) అంతే హాట్ టాపిక్ గా మారాయి. తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటో అభిమానుల్లో వైరల్ గా మారింది. నివేద చేతులపై పింక్-ఎరుపు మచ్చలతో లోపం బహిర్గతమైంది. వాక్సింగ్ ఇతర



అందం పెంపొందించే ప్రక్రియల వల్ల ఆ మచ్చలు ఏర్పడ్డాయా? అని ఆమెను అడుగుతూ చాలా మంది ఆమె మచ్చలపై వ్యాఖ్యానించడం ప్రారంభించారు. కానీ మనుషులకు అలాంటి మచ్చలు ఉండటం సర్వ సాధారణమని తనకు మద్దతునిచ్చే వారి సంఖ్యా అపరిమితంగా ఉంది. చాలా మంది మహిళలు నివేద తరహాలోనే మచ్చలను కలిగి ఉన్నామని అంగీకరిస్తూ...సామాన్యుల కంటే నివేద ఏమీ భిన్నంగా లేదని సంతోషించారు. వాస్తవానికి కెరెటిన్ అనే వర్ణద్రవ్యం వల్ల చర్మంపై మచ్చలు ఏర్పడుతాయి. తాను ఇలా కెరాటోసిస్‌తో కాఫీ షాప్‌లో ప్రత్యక్షమై బహిరంగంగా తన చేతులను ప్రదర్శించి డేర్ చేయడం అందరినీ ఆకట్టుకుంది. తాను ప్రతిదీ ఓపెన్ గా ఉండేందుకు ఇలా చేశానని కూడా నివేతా థామస్ ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ లో పేర్కొన్నారు. కాబట్టి ఇది అసాధారణమైన పరిస్థితి కాదు. ఈ రోజుల్లో పిక్చర్-పర్ఫెక్ట్ బ్యూటీ ప్రొసెస్డ్ మచ్చలేని చర్మ సౌందర్యం కంటే అభిమాన జనం సహజ సౌందర్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందువల్ల సోషల్ మీడియా వినియోగదారులలో చాలామంది ఆమె చర్మ లోపాలతోనూ అద్భుతంగా కనిపిస్తున్నారని ప్రశంసిస్తున్నారు. అన్నట్టు నివేద థామస్ మలయాళీ అమ్మాయే అయినా తనతో ఒకసారి తెలుగులో మాట్లాడితే ఇంత స్వీట్ గా తెలుగమ్మాయిల్ని మించి గొప్పగా తెలుగు మాట్లాడుతున్నారని అంగీకరించి తీరాల్సిందే. టాలీవుడ్ మీడియా ఇంటర్వ్యూల్లో ఎంతో చక్కని తెలుగు మాట్లాడుతూ ప్రతిసారీ ఆశ్చర్యపరచడం నివేదకే తెలిసిన విద్య.




# బ్రాండ్ మాటేమోగానీ ప్రగ్య భంగిమపైనే అందరి దృష్టి!

దిశా పటానీ తర్వాత సోషల్ మీడియా క్వీన్ గా ముంబై బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ పేరు అమాంతం పాపులరైంది. దిశా మొదలు పెట్టిన సీకే (కెల్విన్ క్లెయిన్) బ్రాండ్ ప్రమోషన్ తరహాలోనే ఆ తర్వాత ప్రగ్య కూడా ఇన్ వోర్ కి ప్రచారం మొదలు పెట్టి వేడెక్కించే ఫోటోలు.. వీడియో ట్రీట్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇన్ స్టాలో అసాధారణ ఫాలోవర్స్ ని సంపాదించుకుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ భామ ఖాతాలోకి ప్రఖ్యాత డీజిల్ బ్రాండ్ చేరింది. దీనికోసం భారీ కాంట్రాక్ట్ కుదుర్చుకుందని లక్షల్లో రెవెన్యూ ఆర్జిస్తోందని తెలుస్తోంది. డీజిల్ బ్రాండ్ ఇన్ వోర్ ధరించి బ్లూ జీన్స్ షర్ట్ ధరించింది. అలాగే బాటమ్ లో బ్లూ జీన్స్ షార్ట్ తో బటన్ లెస్ ఫోజులో చెలరేగిపోయింది. నీలిరంగు డెనిమ్ జాకెట్.. చిట్టి పొట్టి డెనిమ్ షార్ట్ లు ఈ భామకు కొత్తేమీ కాదు కానీ.. డీజిల్ బ్రాండ్ డీప్ బ్లూ స్పోర్ట్స్ బ్రా ప్రగ్య టోన్డ్ బాడీకి ప్రత్యేక ఆకర్షణగా మారింది. అలా పాల మీగడ నాభి అందాల్ని ఎలివేట్ చేస్తూనే.. ఒంపు సొంపుల్ని ఎరవేసిందిలా. ప్రగ్య హాటెస్ట్ పోజ్ అమాంతం బోయ్స్ లో వేడిని పెంచింది. అలా గాల్లో చేతులు మెలితిప్పి కుర్రకారు గుండెల్ని మెలి తిప్పేసింది ప్రగ్య. మండే బ్లూస్ నా స్టైల్లో అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ గా మారింది. మరోవైపు మంచు విష్ణు సరసన శ్రీనువైట్ల దర్శకత్వంలో ఢీ అండ్ ఢీలో ప్రగ్యకు ఛాన్స్ దక్కనుందన్న ప్రచారం సాగుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే తన వెయిటింగ్ ఫోటోషూట్ల కష్టం ఇన్నాళ్లకు ఫలించినట్టే.

# ఫ్యామిలీమ్యాన్ దర్శకద్వయంతో రాశీ ఖన్నా బిగ్ డీల్



అందాల రాశీ ఖన్నా బాలీవుడ్ కి జంప్ అయిపోతోందా? అందుకు సీరియస్ ప్రయత్నాల్లో ఉందా? అంటే అవుననే సమాచారం అందుతోంది. ఈ భామకు ఇటీవల తెలుగులో అవకాశాలు తగ్గాయి. ఆ క్రమంలోనే తమిళంలో సెటిలయ్యే ప్రయత్నం చేసింది. అక్కడ వరసగా సినిమాల్లో నటిస్తోంది. అయితే దీపం ఉండగానే చక్కదిద్దుకునే పనిలో భాగంగా అటు హిందీ చిత్రసీమపైనా దృష్టి సారించిందట. నిజానికి రాశీ బాలీవుడ్ లోనే కెరీర్ ప్రారంభించి సౌత్ కి వచ్చింది. 2013 హిట్ చిత్రం మద్రాస్ కేఫ్ (జాన్ భాయ్)తో ముంబై పరిశ్రమలో తెరంగేట్రం చేసిన రాశీ అవసరాలతో టచ్ లోకి రావడంతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వగలిగింది. ఇక్కడ వరుసగా సినిమాల్లో నటించింది. అయితే ఇటీవల కొన్ని ఫ్లాపులు ఇబ్బందికరంగా మారాయి. ఇక్కడ అడపాదడపా అవకాశాలు దక్కుతున్నా కెరీర్ పరంగా జోష్ ఏమంత లేకపోవడంతో చాలా తెలివైన నిర్ణయాలు తీసుకుంటోందిట. తాజా సమాచారం ప్రకారం.. రాశీ ఖన్నా దర్శకద్వయం రాజ్ అండ్ డీకే తెరకెక్కించే వెబ్ సిరీస్ కి సంతకం చేసినట్లు సమాచారం. ఇందులో షాహిద్ కపూర్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. రాజ్ అండ్ డీకే 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ అన్ని భాషల్లోనూ విజయవంతం కావడంతో సూపర్ పాపులారిటీ పొందారు. ప్రస్తుతం రెండవ సీజన్ విడుదలకు సిద్ధం చేస్తున్నారు. తాజా వెబ్ సిరీస్ సక్సెసైతే ఇకపై మరిన్ని బాలీవుడ్ ఆఫర్లతో ముంబై పరిశ్రమలోనే అందాల రాశీ సెటిలయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. రకుల్ ప్రీత్ తర్వాత రష్మిక మందన కూడా బాలీవుడ్ లో అడుగు పెట్టేస్తోంది. ఆ కోవలోనే ఎందరో సౌత్ భామల్లానే నేటితరం భామల్లో రాశీ ఖన్నా బాలీవుడ్ లో పెద్ద స్టార్ డమ్ అందుకునే ప్రయత్నం చేస్తుందనే భావిస్తున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989